Reg. No. 1118. 316020 విడిప్రతిక అణాన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 30. ANDHRA PATRIKA. MADRAS THURSDAY 23-3-1941 No. 297

జస్సికి 45 మైళ్లలో రష్యాసేన

మాన్‌స్టీను ప్రధాన కేంద్రం మార్చబడెనా ?

మాస్కో ; మార్చి 21: మార్షలు కోసీవుగారి సేనలు జస్సికి 45 మైళ్ల దూరమున నున్న వనియు, జెనరలు మాన్‌స్టీనుగారు తన ప్రధాన కేంద్రాన్ని జస్సినుండి మార్చినట్లు తెలియుచున్న దని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు.

మార్షలు కోసీవుగారి సేనలు బాల్టి రైల్వే జంక్షనుకు 7 మైళ్ల దూరమునవున్నవి. జనరల్ మాన్‌స్టీనుగారి ప్రధానకేంద్రమగు జస్సికిపోవు రైలుమార్గము బాల్టినుండి యే ప్రారంభమగుచున్నది. జస్సి నగరము రుమేనియా సరిహద్దులయందు ప్రవహించుచున్న ప్రుత్ నదికి ఆవలగ పడివైళ్ల దూరమునవున్నది. సోవియటుసేనలు జస్సినగరానికి 45 మైళ్లదూరమున నున్నవి. జస్సి నగరానికి అపాయం అధికమగుటచే జెనరలు మాన్‌స్టీనుగారు తన ప్రధాన కేంద్రాన్ని మరొక సురక్షిత ప్రాంతానికి మార్చినట్లు తెలియుచున్నది.

లోవునగరం వైపునకు దాడిచేయుచున్న రష్యాసేనలు శత్రురక్షణలను ఛేదించుచు శత్రువుకు అపారమగు నష్టం కలుగజేయుచున్నవి. మరొక రష్యా సైనికదళం కార్పెతియను పర్వత శ్రేణులు వైపునకు పురోగమనం సాగిస్తున్నవి. ఈ సేనలన మూరంగ ఈ పర్వత శ్రేణులు దృగ్గోచరమగుచున్నవి. ఈ సేనలు లోవునగరానికి 50 మైళ్లదూరంలోవున్నవి. లిన్నిట్సా ప్రాంతమున్న రావునగరాల మధ్యపోరాటం మరింత తీవ్రంగ వున్నది. రోవ్నోలోవు రైలుమార్గమున బ్రాడికి ఈశాన్యంగ 25 మైళ్లదూరంలో వున్న వర్చునగరం ఒడెస్సాకు ఉత్తరంగ 100 మైళ్ల దూరంలో వున్న ఆర్చ్యంకానగరం రష్యనుల వశమైనట్లు ప్రకటింపబడినవి. జర్మోలిట్టు బాల్టిరైలుమార్గం ఛేదింపబడినట్లు కూడ రష్యా అధికారులు తెలుపుచున్నారు.

మాన్‌స్టీను ఇంకను ఓడిపోలేదు.

రష్యాసేనలు ఈ విధంగ అన్నివైపుల విజృంభించుచున్నను జెనరల్ మాన్‌స్టీనుగారు పూర్తిగ ఓడిపోయారని చెప్పబడుటలేదు. వారి సేనలకు అపారమగు నష్టము కలిగినది. కొన్నియుద్ధాలలో వారు ఓడిపోయిరి. అయినను వారు మిగిలియున్న సేనలను సమకూర్చుకొని ప్రధాన రైలుమార్గములకై 500 మైళ్లి ముఖమున జరుగుచున్న ఈ పోరాటమునందు మరల తీవ్రమగు ప్రతిఘటన సాగించుచున్నారు. లోవునగరం శూర్పుకిక్కనుండి నిలోవేవునగరం ఉత్తరపు దిక్కువరకు జర్మనుల స్వాధీనమునందున్న ప్రధానరైలుమార్గములు ఒక్కొక్కటిగ రష్యనుల వశమగుచున్నది.

ఫిన్లండు రంగం

కరేలియను భూసంధి పశ్చిమవైపున రష్యాసేనలు ఫిన్లండుసేనలు నెదిరించినవనియు, ఈదాడులు వ్యర్థమైనవనియు జర్మను న్యూస్ ఏజన్సి ఒక వార్త ప్రకటించినది.

ఫిన్లండు-రష్యా సంధిషరతుల వివాదం

ఫిన్లండు ప్రభుత్వప్రకటన

లండన్, మార్చి 21:—

సోవియట్‌రష్యా సూచించిన సంధిషరతులకు ఆనంగీకారాన్ని తెలియజేస్తూ ఫిన్లండు పంపిన ప్రత్యుత్తరాన్ని ఫిన్లండుప్రభుత్వం ఈ విధంగా బహిరంగపరిచింది: "ఫిన్లండు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను సంరక్షించుకోవాలనే సాధ్యమైన మార్గాన్వేషణ చేయడం తన ధర్మమని ప్రభుత్వం ఎంచినది. రష్యా సూచించిన షరతులు కఠినమైనవైనప్పటికీ, మార్పులేకుండా ఆ ప్రతిపాదనలను స్వీకరించడం కొనిపని అని ప్రభుత్వం నిశ్చయించుకున్నప్పటికీ వివాదాంశములు స్పష్టీకరింపబడుగల ఏ అవకాశాన్ని త్రోసిపుచ్చడానికి ప్రభుత్వం ఇష్టపడలేదు.

"అందుచేత ఫిలైనంత అనుకూలంగా షరతులు గల శాంతిసమాధానాన్ని ఫిన్లాండుకు చేకూర్చడంకోసం ప్రభుత్వం కృషి సాగిస్తుందని పార్లమెంటుకు తెలియజేయడమైనది. పార్లమెంటులో మెజారిటీ ప్రభుత్వోద్యమంతో సంపూర్ణంగా ఏకీభవించింది. రష్యా సూచించినషరతులు ప్రధానాంశాలలో సమ్మతంగా లేవని చెప్పి, ఫిన్లాండు అవలంబించిన వైఖరికి గల కారణాలను వివరించవలసిందని అల్పసంఖ్యాకులు కోరిరి. మెజారిటీకోర్కెకు 105 వోట్లు, మైనారిటీకోర్కెకు 80 వోట్లు వచ్చినవి. మొత్తంమీద ఉభయపక్షములు ఫిన్లండు స్వయంనిర్ణయ సూత్రాన్ని అంగీకరించినవి

"షరతుల విషయమై ఫిన్లండుకుగల అభిప్రాయములను దృష్టాంతమును వివరించడానికి అవకాశం కావలెనని ఫిన్లండు ప్రభుత్వం రష్యాకు సూచించింది.

"సోవియట్ రష్యాకు ఫిన్లండు ప్రత్యుత్తరం అమిత అసంతృప్తికరంగా తోచింది ఫిబ్రవరి 19 వ తేదీన రష్యాసూచించిన షరతులు ముఖ్యమైనవనీ, వాటిని అంగీకరించనిదే శాంతిసమాధానం కుదురదనీ సోవియట్ రష్యా ప్రత్యుత్తర మిచ్చింది.

"ఫిన్లండు పార్లమెంటు తిరిగి మార్చి 14 వ తేదీన రహస్యంగా రష్యాప్రత్యుత్తరాన్ని చర్చించి సోవియటు రష్యాకు నిరాకరణ సమాధానం ఇవ్వకతప్పదని ప్రకటించిన ఫిన్లండు ప్రధానితో ఏకీభవించింది.

"సంధిషరతులను వివరంగా తెలియజేయవలెననీ, వాటితాత్పర్యాన్ని విశదీకరించవలసిన అవసరంవున్నదనీ ఫిన్లాండుప్రభుత్వం రష్యాప్రభుత్వానికి తెలియజేసింది. తన అభిప్రాయమును ప్రకటించడానికి రష్యా అవకాశం ఇవ్వనందుకు షరతులభావం ఇదమిద్ధమని నిర్ధారణ కాకపూర్వమే వాటిని అంగీకరించ వలసిందని రష్యా పట్టుపట్టినందుకు ఫిన్లండు విచారాన్ని వెలిబుచ్చింది. శాంతి సమాధానం కోసం తన కృషి చేస్తూనే వుంటుందని ఫిన్లాండు తెలియజేసింది."

'నిరాకరణ బాధ్యత ఫిన్లాండుదే'

మాస్కో, మార్చి 21:

సోవియట్‌రష్యా సూచించిన 6 ముఖ్యమైన షరతులను చర్చ లేకనే ఫిన్లండు త్రోసిరాజన్నదనీ; వీటిని అంగీకరించినదే సమాధానం కుదురదని రష్యా ఫిన్లండుకు తెలియజేసింది; ఇక శాంతి సమాధాన నిరాకరణకు సంపూర్ణమైన బాధ్యత ఫిన్లండుదేనని మాస్కో రేడియోలో ప్రకటించారు.

బాల్కనురాజ్యాలపై దాడి ప్రారంభమగునా?

మధ్యధరాప్రాంతాలకు క్రొత్తసేనలు

జ్యూరిచ్, మార్చి 21: ఇటలీ సరిహద్దులయందున్న నాజ్రి పుటను పత్రికావిలేఖరి ఆ పత్రికకు ఈ క్రింది వార్త పంపెను:— మధ్యధరాసముద్ర ప్రాంతాలలో అధికంగ సేనలను దింపుటకై మిత్రరాజ్యాలు గొప్ప సన్నాహములు గావించుచున్నవని ఇటలీలో వదంతులు వ్యాపించుచున్నవి. త్వరలోనే బాల్కనురాజ్యాలపై దండయాత్ర ప్రారంభమగునని కూడ వదంతులు వినవచ్చుచున్నవి.

సార్డీనియా కార్సికా ద్వీపాలలో సేనలు అధికంగ దింపబడుచున్నవనియు, దక్షిణ ఫ్రాన్సుయందును మధ్యధరా ప్రాంతంలో మరి పెక్కుచోట్ల సేనలను దింపుటకై జెనరలు ఈసెను హోవీరుగారు విపులసన్నాహాలు గావించుచున్నారనియు ఊహింపబడుచున్నది.

కెయిరోకు సర్ విల్సను ప్రయాణము:

మధ్యధరా ప్రాంతపు మిత్రమండలి ప్రధానసేనాని సర్ హెన్రి మెయిట్లాండు విల్సనుగారు మిత్రరాజ్యాల అధికారులతో సంప్రదింపులు జరుప మంగళవారము కెయిరోకు వచ్చిరి.

బల్గేరియా ఆక్రమణ?

లండను, మార్చి 21: సోఫియా నగరంలోని తంతి, తపాలా ఆఫీసులను జర్మను బలములు ఆక్రమించినవని రాత్రి అంకారా రేడియోలో ప్రకటించారు.

హంగరీ ఆక్రమణ వివరాలు

బ్రాటిస్లావా, మార్చి 21:

హంగరీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిందని ఇంతవరకు గ్రహింపబడని వార్తద్వారా తెలుస్తున్నది. ఈ ప్రభుత్వంలో ప్రధాని జెలా ఇమ్రెడీ హంగరీలోని జర్మనుల (మైనారిటీ) నాయకుడగు బాన్ఫ్రసైతేం అందులో మంత్రిగా వున్నాడట. దేశంలో చాలా అరెస్టులు జరిగినవనీ, విదేశాంగ కార్యాలయోద్యోగులు చాలమంది నిర్బంధంలో వున్నారనీ తరువాతి వార్తలు తెలియజేస్తున్నవి.

"సోవియట్ రష్యాపైన తీవ్రతరంగా దెబ్బతీసే నిమిత్తం జర్మనీ సన్నాహపడుతున్నది. వైరిరాజ్యసంధికి ఒప్పబడిన రాజ్యాలన్నీ తమశక్తులను ఏకంచేసుకోవలెను' అని హంగరీ ఆక్రమణకు పూర్వం ఒక జర్మను ప్రభుత్వాధికారి ప్రకటించెనని అంటున్నారు.

బుడాపెస్టు వీధులలో నాజీ పైరోకులు గస్తీతిరుగుచున్నారని స్విట్జర్లాండు వార్త

హంగరీలోకి వచ్చుకుని రొమేనియా రెండు రుమేనియా సైనిక డివిజన్లను హంగరీ సైన్యాలు అతితీవ్రంగా నిరోధిస్తున్నవి.

"కార్పేతియన్ పర్వత ప్రాంతాన్ని, డాన్యూబ్ నదీప్రాంతాన్ని రక్షించుకోవడానికి హంగరీని జర్మనీ ఆక్రమించక తప్పదు. హంగరీపైన్యం మాత్రం ఆ పని చేయలేదు. ఈ సంగతి అడ్మిరల్ హార్తీ ముందే తెలుసుకొని వుండవలసింది. జర్మనీలో సాంగత్యం దేశవినాశకరమని మరొక పర్యాయం విశదమైనది. నాజీల నెదుర్కొనే రహస్యోద్యమానికి కర్తకులు కార్మికులు ఇకపైన మరింత ప్రోద్బలాన్ని కలుగజేస్తారు. వారే నిజంగా నాజీవిరోధులు" అని మాజీ హంగరీ ప్రధాని కౌంట్ మైకేల్ కరోల్యీ రాయిటర్ విలేఖరి కిచ్చిన ప్రత్యేక సందేశంలో ప్రకటించెను.

పారాషూట్ దళాలు దిగినవి

హంగరీలో అనేక తావులలో పారాషూట్ దళాలు దిగినవనీ, హంగరీ సైనికులు కొన్నిచోట్ల నిరోధించినప్పటికీ నిరోధం సక్రమంగా సాగడం లేదనీ బుడాపెస్టు నుండి వచ్చిన ఒక స్వీడెను ప్రయాణికుడు తెలియజేసెను.

కెయిరో, మార్చి 21:

జర్మనుల బాల్కనుసేనా వాహిని హంగరీలోకి వెళ్లిపోనున్నది.

జనరల్ మాన్‌స్టీన్ సైన్యం బెసారేబియాలో జనుకకు వచ్చి పడుచున్నది మార్షల్ టిమోశంకంలో నుంచి సేనలను జర్మనులు హంగరీలోకి పంపిస్తున్నారు.

హంగరీ ప్రధాని నికోలస్ కాలీ దక్షిణ హంగరీకి పరుగెత్తివచ్చి, అక్కడ నాజీ నిరోధుల నిరోధ ఉద్యమాన్ని ప్రోత్సహిస్తున్నాడని తెలిసింది. 200 మంది హంగరీ పార్లమెంటు సభ్యులు నిర్బంధంలోవున్నారని స్విట్జర్లాండ్ వార్త. రుమేనియా సరిహద్దులో ఇంకా యుద్ధం జరుగుతూవున్నదని తెలియవచ్చింది.

పాలితరాజ్యాలకు స్వాతంత్ర్యం

పాలకులబాధ్యత : కార్డెలుహల్ నిర్వచనం

వాషింగటను, మార్చి 21 : నేటిదినం అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి కార్డెలు హల్‌గారు మాట్లాడుచు పాలితరాజ్యాల విషయమున పాలకుల బాధ్యతనుగూర్చి ప్రస్తావించి ఇట్లుచెప్పిరి :—

స్వాతంత్ర్యమును వాంఛించు పాలిత రాజ్యముల విషయమున స్వతంత్ర రాజ్యములకు ఒక గొప్పబాధ్యతయున్నది. కొన్ని స్వతంత్రరాజ్యములకు మాండేటరీ రాజ్యములు కాలనీలు ఆధీనరాజ్యాలు యున్నవి. ఈ విధంగా తమ హస్తగతమగుచున్న దేశాలను ఆర్థికంగ అభివృద్ధిపరచి ప్రజలను విద్యావంతులుగ నొనర్చి స్వపరిపాలన బాధ్యతలను వహించుటకు స్వాతంత్ర్యము అనుభవించుట కర్హులను గావించి చేయు బాధ్యత పాలకరాజ్యాలపై యున్నది.

స్వాతంత్ర్యాన్ని ఆరాధించు ప్రజలందరు స్వాతంత్ర్యస్థాపనకై పోరాడి స్వాతంత్ర్యము అనుభవించుటకు తమ అర్హతను రుజువు చేసికొనుట భాధ్యతయగును. యుద్ధానంతరం ప్రపంచంలో శాంతికి భంగంకలగకుండుటకై ఒక అంతర్జాతీయ సైనికదళము నేర్పరుపవలసియుండును. ఈ దళం అవసరమైనప్పుడు అంతర్జాతీయ శాంతి రక్షణకై ఉపయోగి పబడును ప్రస్తుతం అంతర్జాతీయ సంబంధాలలో ఏ రాజ్యమునకు అత్యధికమగు ప్రాబల్యంకలుగకుండుటకై వివిధ రాజ్యాలు ప్రత్యేకపు టాడంబడికలు గావించుకొనుచున్నవి. ఇటీవల రష్యా, బ్రిటను, చైనా, అమెరికా రాజ్యాలు కలసి గావించిన ప్రకటన ఫలితంగ సమ్మిళితములను కలుగజేయగల ఇట్టి ప్రత్యేకపు టాడంబడికలకు అవకాశముండదు వర్తక వాణిజ్యముల స్వేచ్ఛను నిరోధించు కుతంత్రములను మానుకొనవలసియుండును.

అంతర్జాతీయ శాంతి స్థాపన సందర్భమున చౌర్జన్యముకు ఆరాధించు రాజ్యాల విషయమున ప్రత్యేకముగ శ్రద్ధ అవసరమగును. జర్మని ఇటలీ జపాను దేశముల విషయమునను వీటితోడ్గు నున్నవారి విషయమునను కొంత తనిఖీ పరిశీలన అవసరమగును. ఈ దేశ ప్రజలు ఇతరదేశప్రజలతో స్నేహభావంతో కలసిమెలసి యుండుటకు సంసిద్ధత చూపునంతవరకు ఈ పరిశీలన తప్పదు. ఈదేశాల ప్రజలు చౌర్జన్యమును ఆరాధించుట మాని వెసిరనియు జాత్యహంకారములను వదలుకొనిరనియు శాంతియులేమను అభివృద్ధిని వాంఛించుచున్నారనియు ఎంత త్వరితముగ రుజువుచేసిన అంత త్వరితముగ ఈ తనిఖీ అంతమొందును.

ఆర్థికబిల్లునిరాకరణకు కాంగ్రెస్-లీగుప్రయత్నాలు

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి 21:—

ఆర్థికబిల్లును నిరాకరించుటకు కాంగ్రెస్ ముస్లింలీగ్ పక్షములు గట్టిప్రయత్నములను చేయుచున్నవి. వీరు ఒక్కొక్కరు 22 వోట్లు సంపాదింపగలరని అనుకుంటున్నారు. స్వతంత్రపక్షమునకు చెందినవారిలో ఇద్దరిని ఏపక్షమునకూ చెందని ముగ్గురిని మరో ఇద్దరినీ తమతో వోటుచేయునట్లు చేయగలమని వీరు నమ్ముచున్నారు.

జాతీయపక్షంవారు ఇంతవరకు స్థిరనిర్ణయమునకూ రాలేదు. మొదట్లోనే బిల్లు నిరాకరించుటకంటె అనేక మార్పులను సూచించి బిల్లు స్వరూపమును పూర్తిగా మార్చుచేయుట మంచిదని ఈ పక్షీయులలో కొందరు భావించుచున్నారు.

కాని వీరిలో అధికసంఖ్యాకులు మొదటి రీతింగ అప్పుడే నిరాకరింపదలచినట్లు తెలియుచున్నది. పక్షంలో ఈ మెజార్టీ అభిప్రాయమే నెగ్గుతుందని తెలియుచున్నది. ఆ సందర్భంలో ఆర్థికచట్టాన్ని త్రోసివేయుటకు ప్రతికూలపక్షములకు 57 వోట్లు రాగలవు.

ప్రభుత్వంపైభరి తమాషాగా వుంది. ఆర్థిక బిల్లుమీద శాసనసభ నిర్ణయం తెలిసేవరకూ అసెంబ్లీ నిరాకరించిన రైల్వేబడ్జెటులోని, డిమాండులను గవర్నర్ జనరల్‌గారిచే సర్టిఫై చేయింపరు.

అసెంబ్లీ కోతి ప్రతిపాదనవల్ల పోయిన 10 కోట్ల రూపాయలు లేనందువల్ల రైల్వే బడ్జెటు తారుమారువారు రిజర్వుఫండులోకి ఈ మొత్తం చేరవలసివుంది. గవర్నరు జనరలు ఈ మొత్తమును సర్టిఫై చేయకపోవడంవల్ల రిజర్వుఫండు మొత్తం తగ్గుతుంది.

అసెంబ్లీకనక ఆర్థికబిల్లును ఆమోదించితే, ప్రభుత్వంవారు రైల్వేరేట్లను పెంచక అసెంబ్లీ నిర్ణయానికి బద్ధులౌతారట.

ఈ విషయములన్నీ గురువారం నాటికి ఒకదారికి రావచ్చునని తెలియుచున్నది.

చర్చ వివరాలు

ఫైనాన్సుబిల్లును గురించి నేడు, సూడవనాడు ఖాళీశాసనసభలో చర్చ జరిగింది. సర్ విజయచంద్ర మజుందారుగారు మాట్లాడుచు కార్పొరేషను పన్నుకల్లు యుండి పూర్వంకంటె మూడా ప్రజల కొనగోలు శక్తి తగ్గిపోయిందన్నారు. సామాన్యమైన డిమాండులు పంచిపెట్టే బ్యాంకులు, ఇన్‌స్యూరెన్సు కంపెనీలు మొదలైనవాటికి దెబ్బ తినులుతుంది. ప్రభుత్వంవారు గతాన్ని విస్మరించి, ఇండియాకు స్వపరిపాలనను చేకూర్చేటందుకు చట్టసమ్మతమైన ఏర్పాట్లు చెయ్యాలి. కేంద్రసభలో కాంగ్రెసు, ముస్లిం లీగుపార్టీల కలయిక, స్థిరమై, బలమై దేశంలో వుభయులకూ సామరస్యాన్ని కలగజేస్తుందని ఆశిస్తున్నామనిరి.

'ఇండియాను అమ్మివేస్తున్నారు'

కాంగ్రెసుపక్ష సభ్యులైన లాలా శ్యామలాల్‌గారు ఫైనాన్సుబిల్లును ఆక్షేపిస్తూ గంటకుపైగా మాట్లాడారు. కాంగ్రెసువారి 'క్విట్ ఇండియా' తీర్మానాన్ని విశదీకరించారు. అహింసా ప్రభావాన్ని నిరూపించారు. దక్షిణాఫ్రికాలో భారతీయుల కడగండ్లను వర్ణించారు. విదేశసైన్యాలను ఇండియాలోకి తెప్పించినందుకూ, 'ఒక్కొక్క ముక్కగా ఇండియాను అమెరికా వారికి అమ్మివేస్తున్నందుకూ ప్రభుత్వంవారిని విమర్శించారు. కొత్తగా విధించబడిన పన్నులేవిధంగానూ సమర్థింపబడజాలవన్నారు. కాంగ్రెసువారు 'ఓడిపోవటం' వల్ల శాసనసభకు హాజరైనా రన్నమాట అబద్ధమనీ, ఎందుకువారు ఓడింపబడాలనీ, ఎవరిచేత ఓడించబడగల వారనీ ప్రశ్నించారు.

ప్రభుత్వంవారితో చేతులు కలిపే సభ్యులు నేడు కాకపోతే, రేపైనప్పటికీ తమ తప్పు తెలుసుకోక పోరనీ, అందుచేత నేడే ప్రతికూలపక్షంతో చేరి వోటుచేయవలసిందనీ, ఆర్థికసభ్యుడు కూడా తమతో చేరవలసిందనీ సభాధ్యక్షుడు అన్నారు. (నవ్వు)

2 వ పేజీ చూడుడు

మిత్రమండలి రాజనీతి

వివిధదేశాలమధ్య సామరస్యంలేదా?

బ్రిటిషు పత్రికల వ్యాఖ్యలు

లండన్, మార్చి 21:

రుమేనియాలోకి విచిత్రగతిని రష్యా సేనల ప్రవేశం, బడోగ్లియో ప్రభుత్వాన్ని నిర్బంధించి రష్యా అవలంబించిన స్వేచ్ఛావర్తనం మిత్రమండలి సమర, శాంతిసమయములు రాజనీతిని మళ్లీ చర్చకు తెచ్చినవి.

ఇప్పటివలెనే ఇకముందు సైతం మిత్రరాజ్య వ్యవహారం సాగేపక్షంలో ఏ క్షణంలోనైనా యుద్ధం భగ్నం కావచ్చుననీ, అందుకు సిద్ధమైవుంటే అది మిత్రమండలికి మహాదాశీర్వాదంగా పరిగణింపబడగలదనీ, లేనిపక్షంలో మహాప్రమాదం సంభావ్యమనీ 'డెయిలీ మెయిల్' లో హెచ్చరించడమైనది.

మిత్రమండలి కంటెటికి ఒకే రాజనీతి వున్నదా లేక రష్యా రాజనీతి వేరు, అమెరికా, బ్రిటనుల రాజనీతులు వేర్వేరుగా వున్నవా? అని ఆ పత్రిక ప్రశ్నిస్తున్నది జర్మనీని నాశనం చేసేటందుకు ముస్తాదికి వున్న దీక్షతో సమానమైన పట్టుదల శాంతి సమయంలో సైతం వుంటుందా? అని ఆ పత్రిక అడుగుతున్నది. ఇప్పటికీ ముఖ్య రాజ్యత్రయానికి రాజకీయంగా ఏకాభిప్రాయం లేదేమని ఇటీవలి సంఘటనలను బట్టి అనేకులు అడుగుతున్నట్లు పత్రిక సూచిస్తున్నది. రష్యాకు ఇటలీ నౌకలను పంపుతామని రూజువెల్టు చేసిన ప్రకటన, బడోగ్లియో ప్రభుత్వాన్ని రష్యా నిర్బంధించడం, అక్షరాజ్య రాయబారులను తరిమివేయవలసిందని ఐర్లాండును అమెరికా కోరడం ఇవన్నీ మిత్రమండలికి ఏక రాజనీతిలేదని చూపుతున్నవనీ, అట్టిస్థితి ప్రమాదకరమనీ పత్రిక అభిప్రాయం.

'సండే అబ్జర్వర్'లో ఈ విధంగా వ్యాఖ్యానించారు: "రాజకీయంగా ఆర్థికంగా అంతా గందరగోళంగా వున్నది నిర్మిబంధంగా శత్రువు (శరణు) అనవలెనని మాత్రమే మిత్రమండలి ఇంతవరకు సూచించగలిగింది. తాము నాశనం చేస్తూవుండే అత్యాచారుల పరిపాలన స్థానంలో రాగల పాలనా విధానాన్ని మిత్రమండలి తెలియజెప్పలేదు."

మాచ్‌ఖండు స్కీము

మదరాసు, మార్చి 22:

జయపూరు సంస్థానంలో జయపూరునకు 38 మైళ్ల దూరంలో దుమూమా చేరువను గల మాచ్‌ఖండు జలపాతమునుండి విద్యుచ్ఛక్తి తయారు చేయుటకు మదరాసు ప్రభుత్వంవారు తలపెట్టిన స్కీమునకు సుమారు 7 కోట్లు ఖర్చగునని తెలియుచున్నది అచట 580 అడుగుల ఎత్తునుండి నీరు పడుచున్నది. ఇంజనీరుల యుక్తికలన ఆయెత్తును 880 అడుగుల వరకు పెంచుటకు వీలున్నది. ఇంకు తగూరను విద్యుచ్ఛక్తి 1 లక్ష కిలోవాట్సు మించియుండును. జయపూరు సంస్థానమునకు విశాఖపట్నం గోదావరి జిల్లాలవరకు పంపవచ్చును. అంతేకాక స్కీము పూర్తిఅయినాక 250000 లక్షల ఘనఅడుగుల నీరు నిలువాయుంచి సెకండునకు 1000 ఘ. అ. నీరును పాలుపొలమునకు వ్యవసాయమునకు పంపుటకు వీలుండును. ఈరీతిగ పరిశ్రమలకు విద్యుచ్ఛక్తిని వ్యవసాయమునకు నీరునుగూడ విశేషంగా యివ్వగల యీ స్కీము యుద్ధానంతరంగాని కొనసాగింప వీలుండదు.

బ్రిటనుకు భారత శాస్త్రజ్ఞుల రాయబారం

కలకత్తా, మార్చి 21:

ఇంగ్లండునందలి శాస్త్రపరిశోధన సంస్థలు యుద్ధకృషికెట్లు తోడ్పడుచున్నవో తెలిసికొనుటకుగాను భారతశాస్త్రజ్ఞుల రాయబార మొకటి త్వరలో ఇంగ్లండు వెళ్లునని తెలియుచున్నది. ఇప్పుడు భారతదేశములోనున్న లండన్ రాయల్ సొసైటీ కార్యదర్శి ఏ. వి. హిల్‌గారి సూచనపై కేంద్రప్రభుత్వమువారు ఈ రాయబార వర్గమును పంపుటకు తీర్మానించియున్నారు. బహుశః, భారతీయ ప్రభుత్వమువారి శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన బోర్డు అధ్యక్షులు సర్ శాంతి స్వరూపభట్నాగర్‌గారు ఈ రాయబారవర్గమునకు నాయకుడుగా నుండును. ఇంకొ నలుగురు గొప్ప శాస్త్రజ్ఞులు రాయబారవర్గములో నుందురు. అ. ప్రె.

S. S. S.

దూరదృష్టి

ప్రపంచజ్ఞానము

చేర్చేరు అర్థముగల మాటలు

అయితే

ఈ రెండిటి దృష్టిలో విచారిస్తే

మీరు తప్పక

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు కొనాలి.

AAS S. S. S. 18

డా॥ పంగల శివరామయ్యగారు

న్యూఢిల్లీ, మార్చి 21:—

ఆక్స్ఫోర్డు విశ్వవిద్యాలయ రాజకీయ విజ్ఞాన శాస్త్రపండితుడును, కొంతకాలము జనీవా యందలి నానాజాతి సమితి సెక్రటేరియటులో పనిచేసియుండిన డా॥ పంగల శివరామయ్యగారు అంతర్జాతీయ వ్యవహారముల భారతసంస్థకు కార్యదర్శిగా నియమింపబడిరి. ఇటీవల వారు భార్జి పుచ్చుకొనిరి.

చర్చ వివరాలు

ఫైనాన్సుబిల్లును గురించి నేడు, సూడవనాడు ఖాళీశాసనసభలో చర్చ జరిగింది. సర్ విజయచంద్ర మజుందారుగారు మాట్లాడుచు కార్పొరేషను పన్నుకల్లు యుండి పూర్వంకంటె మూడా ప్రజల కొనగోలు శక్తి తగ్గిపోయిందన్నారు. సామాన్యమైన డిమాండులు పంచిపెట్టే బ్యాంకులు, ఇన్‌స్యూరెన్సు కంపెనీలు మొదలైనవాటికి దెబ్బ తినులుతుంది. ప్రభుత్వంవారు గతాన్ని

కృష్ణప్ యొక్క "అనుదిన అల్పమోతాదు" క్రీళ్ల వాత నొప్పులేగాక ఎట్టికొప్పులు, తీపులపైనను పోగొట్టును. యెప్పుడూ ఆరోగ్యంగా వుండేటందుకు కృష్ణప్ నిత్యమోతాదే దారి రహస్యం. కృష్ణప్ బాలుసవలెనే, మీరూ ఎదుపు ఆరోగ్యంగా వుండరాదు ? మీరు యీ చిన్న ఆరోగ్యమాత్రాన్ని అనుసరిస్తే అనగా నిత్యం కృష్ణప్ తీసుకుంటే అలనివలెనే మీరు మీ 20 వ ఏట పనులను ఎంత ఓపికగా చేసేవారో అట్లా చేయగలరు :—

ప్రపంచం అంతటా ఆరోగ్యానికి టానిక్కు కృష్ణప్. 119 విభిన్న దేశాలలోగల ప్రజలు దీనిని అనుదినం సేవిస్తారు. అది ఏ కెమిస్టు, స్టోరు, లేక బజారులోనైనా లభించును. రోజుకు ఒక్కదమ్మిడి ఖర్చుతో అది మీకు పూర్ణారోగ్యాన్ని చేకూర్చుతుంది.

KRUSCHEN

కృష్ణప్ "అనుదిన అల్పమోతాదే దానికి కారణం'

No. 101

కనబడుటలేదు

నా తమ్ముడు విరాల విశ్వనాథం - ఎరుపురంగు - చిన్న ఫిలిక - వయస్సు షుమారు 20 సం॥ పెండ్లిఅయినవాడు - ప్రాయం షుమారు 5½' అడుగుల ఎత్తు - మితిమీతిగు లేక షుమారు సెలకోలల పూర్వము ఎల్లు విడచి వెళ్లిపోయినాడు తెలియనివారిచే కృతజ్ఞుడను.

విరాల నారాయణమూర్తి,
రోడుకొల్లు అత్తిపోస్టు, పశ్చిమగోదావరి జిల్లా.

నోటీసు

మద్రాసు హైకోర్టు ఫయిలు నం॥ పి. 57/44

శ్రీరాజా మల్రాజు లక్ష్మీ వెంకయ్యమ్మారావుగారి విల్లును గురించి.

పిటిషనరులు - శ్రీ రాజామల్రాజు రమాదేవమ్మగారు, మరికక్కగు.

రెస్పాండెంట్లు - శ్రీరాజామల్రాజు వెంకట నరసింహారావు బహద్దరు జమీందారుగారు, వగయిరా

లేటు శ్రీ రాజామల్రాజు లక్ష్మీ వెంకయ్యమ్మారావు బహద్దరు జమీందారిణిగారు సుద్రాసులో 6-10-1943 తారీఖున వ్రాయించిన విల్లును పునస్కరించుకుని "లెటర్సు ఆఫ్ అడ్మినిస్ట్రేషన్" కొరకు, సదరు విల్లులో ఉదహరింపబడిన "లగటీ" శ్రీరాజామల్రాజు వెంకట విజయగుండాలరావుగారు మైనరు అయినందున తల్లి రమాదేవమ్మగారు సంరక్షకురాలుగా పిటిషన్ దాఖలుచేసినారని యిందుమూలముగా తెలియజేయనమయినది. యిష్టేటు యొక్క విలువ రు 3,80,000/-లు గాను, నికరము రు 3,11,100/-గాను తెలియజేయడమైనది

ఎ. వి. రామనరసు,
పిటిషనరు తరపు అడ్వొకేటు.

శతపుర కృష్ణాభ్రక భస్మం

మధుమేహము, అతిమూత్రము, మూత్రపు చురుకు, మంట, శుక్లనష్టము, పొడిదగ్గు, మొదలగు సమస్త మేహవ్యాధులకు శ్రేష్ఠమైనది గర్భిణులు గూడ వాడవచ్చును. అనుపానము, పథ్యము మందుతో పంపబడును 20 దినములకు 1 తులం రూ 4

చరకాశ్రమము,
92, అగ్రహారం: గుంటూరు

మధుర పాండియన్ ఇన్‌స్యూరెన్సు

(అన్నివిధముల అగ్నిప్రమాద సంరక్షణ మనుపు దూద్రము) కంపెనీకి గాను పుస్సావాయితో పనిచేయు అనుభవము పలువందిగల సబ్-యేజంట్లు కావలెను. ఈ దిగువ ప్రథమ యేజంట్లు వ్రాయుము.

KMS లక్ష్మణయ్యర్ & సన్సు,
శివాలయ వీధి, బెజవాడ
మెయిన్‌రోడ్డు, రాకినాడ
మంచిపొందివారి వీధి, విజయనగరం

యీనాడు వేలకొలది ఈవిధముగా చెప్పుచున్నారు

నా చిన్నతనంలో అతి అపాయకరమైన బల్లవ్యాధి (లివర్ వ్యాధి) కలిగినప్పుడు దానినుండి నన్ను కాపాడ గలిగినది భగవంతుని మాయ తప్ప మరొకటి లేదన్న నిశ్చితాభిప్రాయ మున్నది. అనేక యేండ్లు గడిచినవి. యీనాడు నా కుమారుడు లివర్ డిజీజుతో బాధపడుచున్నాడు. నేను ప్రతిరోజు ఆమాయపవలె లభించి నన్ను రక్షించినది. నేను ప్రతికాపంటే అనేకారణము.

పేరుగాంచిన డాక్టర్లచే శిశువులకు కడుపులో కలుగు బల్లవ్యాధులకు, తత్సంబంధమగు రుగ్మతలకు 'ఉత్కృష్టమైన మందు' గా పొగడబడినది.

చిట్టిబాబు అవలేహం

అన్నిచోట్ల అమ్మబడును.

జమిడి వెంకటరమణయ్య & సన్స్,
మైలాపూరు, మద్రాసు.
వర్క్ ఆఫీసు: కుంభకోణం.
బ్రాంచీలు:- కలకత్తా, బొంబాయి, బెజవాడ, తిరుచినాపల్లి, లక్నో, విజయనగరం.

మనసారవిందిని

ఎముకు, పనిమి, తెలుపుగల శరీరము, మాత్రపు దుంపు, స్త్రీల దుస్సమ్యాధులకు పథ్యాయధం. అనుపానమునకు చందిని అత్తరు సహా పెట్టు రు. 2-1-0. పోస్టేజి రు. 0-9-9.

పి. శి. ఏ. ఆండు కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిచేపి, నెల్లూరుజిల్లా.
మధరాసు బ్రాంచి:—7, నీలమొదలివీధి, జార్జిటౌన్, పెలెస్టు లాకిన్ ఎదుటి.

గంటల పంచాంగం

స్వభాను సం॥ ఫాల్గున బ॥ చతుర్దశి 1944 సం॥ మార్చి 23 గురువారం

సూ॥ చతు రా 8-43 శత ఉ 7-35 పూభా తె 5-54 వర్జ్యం మ 1-32 ల 3-1 కు.

బ॥ అమా॥ మార్చి 24 శుక్రవారం

సూ॥ అమా సా 6-23 పూభా తె 4-21 వర్జ్యం మ 2-52 ల 4-22 కు.



ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ ఫాల్గున బ॥ చతుర్దశి గురువారము

హంగరీ ఆక్రమణ

హంగరీకి రాజు లేడు కాని కిరీటమున్నది. దాని పేరిట అడ్మిరల్ హార్థీ రీజెంటుగా వ్యవహరించి పరిపాలిస్తున్నాడు. జర్మనులు హంగరీని ఆక్రమించారు. అడ్మిరల్ హార్థీ, అతని అనుయాయులైన మంత్రులు హిట్లరుతో సంప్రతింపులకు వెళ్ళినపుడు అక్కడక్కడే బందీకృతులైనారని వార్తలు తెలుపుచున్నవి.

హంగరీని జర్మనులు ఆక్రమణ చేసినా రన్న విషయం ఆశ్చర్యకలిగించదు. కాని అడ్మిరల్ హార్థీని బంధించారంటే వింత విషయమే. హార్థీ జర్మనులతో స్నేహభావం పెంపొందించుకొని వారి వత్తాసితోనే తమ దేశాన్ని తిరిగి విస్తరింపజేసుకున్నాడు. జాన్ గంథర్ వ్రాసినట్లు "మ్యూనిచ్ ఘట్టం అయిన తరువాత జర్మనీ సహాయితుతో, పోయిన స్లొవాకియా ప్రదేశాన్ని సంపాదించుకున్నారు. 1939 మార్చిలో జర్మనులు బోహిమియా మరియు మోరేవియా కాజేసిన తరువాత జర్మనుల సహాయం లేకనే రుమానియాలో తమ పూర్వ ప్రదేశాన్ని ఆక్రమించుకొని పోలెండు దగ్గర సరిహద్దు ఏర్పరచుకున్నారు. సెప్టెంబరుమాసంలో పోలెండు అనేది అంతరించి పోయింది. రష్యా సరిహద్దు దేశమైనది. అందువల్ల ఇపుడు రుమానియాను ఎందుకు తీసుకొన్నామా అని బహుశ విచారిస్తూ ఉండవచ్చు".

అయితే యుద్ధ సమయంలో ముఖ్యంగా జర్మనీకి పూర్వ మిత్రభావం అన్యోన్యతలు మరాక్రమణకు, దుర్నడతకు అడ్డురావు. జర్మనులు ఎవరికి ఎపుడు సహాయంచేసినా దానిని చివరికి స్వప్రయోజనంకొరకు త్రిప్పుకొనుటం కోసమే చేస్తారన్నది, హంగరీ ఆక్రమణతో మరీ ధ్రువపడినది. రష్యాతో యుద్ధానికి దిగకపూర్వం, రుమానియానుంచి రష్యా కు బెసరేబియాను ఇప్పించారు.

బెసరేబియాలో రష్యన్ రంగోద్ధతి గమనించి ముందే జాగ్రత్త పడుట మంచిదని జర్మనులు హంగరీని ఆక్రమించుకొన్నారు. జర్మను సేనాధిపతి మాన్‌స్టీను మొన్నటిదాకా తనకు కార్యస్థానముగా నున్న జస్సీని వదలి పోయి జస్సీ రష్యాను సేనలు అక్కడికి 45 మైళ్ళదూరంలో ఉన్నాయనీ వార్తలు వచ్చినవి. అంతేకాక డినిస్టర్ నదికి పైన ఉన్న జర్మనుస్థావరమును రష్యాను సేనలు చుట్టుకగొట్టినవి. సెర్బియా యూరపునకు తూర్పున గోడవలె యున్న కార్పేతియను పర్వతశ్రేణి రష్యను సేనలకు దుర్గోచర మవుచున్నవి. ఇటువైపు ఎలా ఉన్నప్పటికి రుమానియాను ప్రమాదము దినదినమునకు హెచ్చిపోవుచున్నది. ఈ మధ్య రుమానియా సంధిప్రయత్నములను కూడ చేయుచున్నదని వార్త వచ్చినది. ప్రిన్సుస్టిర్బీ టర్కీకి పోయి సంధి మాటలు ముచ్చటించెనని కూడ అనిరి. రుమానియా అకస్మికంగా సంధిచేసికొని తమ చేతులలోనుంచి దూసికొని పోకుండా జర్మనీ కావలాకాయవలసియున్నది. రుమానియా కనుక పోయిన జర్మనీకి నూనెమొదలయిన యుద్ధావసర వస్తువులు అనేకం కగ్గిపోవుటతథ్యము. కాబట్టి జర్మనులు హంగరీని ఆక్రమించుటలో హంగరీవల్ల వచ్చే ప్రయోజనంకన్న తద్వారా రుమానియామీద చిక్కిపట్టి ప్రాధాన్యమైనది. రుమానియా నూనెగనులకు, కార్పేతియను శ్రేణికి, ట్రాన్సిల్వేనియాలకు, హంగరీ మధ్యగా వెళ్ళడం దగ్గరదోవ. ఇకేశాక హంగరీ రాజధానినగరం బుడాపెస్టునుంచి యుగోస్లావియాకు, రుమానియాకు చాలా ముఖ్యమైన రైలు మార్గాలున్నాయి. కాబట్టి సైనికవ్యూహంలోనూ, ముడిపదార్థాల ఉత్పత్తిలోనూ, బాల్కాను రాజ్యాలకు గల ప్రాముఖ్యతను, రష్యా పురోగమనమును గమనించినట్లయితే జర్మను లహంగరీ ఆక్రమణ ఆశ్చర్యమును కలిగించదు. బల్గేరియాను ఆక్రమించిన దన్నా విస్మయ మక్కరలేదు.

ఉ. బర్మాలో మిత్రపురోగమనం

చిండ్విన్‌పశ్చిమానశత్రువిజృంభణసాగుచున్నది

న్యూఢిల్లీ, మార్చి 22:

ఉత్తర బర్మాలో మిత్రసేనలు జంబూబాంబు, సంప్రాబం అను రెండు కీలక స్థానములను ఆక్రమించుకొనెను. చిండ్విన్‌కు పశ్చిమముగా శత్రుపురోగమనం సాగుచునేయున్నదనియు, అయితే టిడిం ప్రాంతంలో రెండు శత్రుదాడులను మిత్రసేనలు తిరుగగొట్టెనియు, శత్రుదళాలు ఉత్తరముఖముగా ముందంజ వేస్తున్నవనియు, నేటి ప్రకటన తెలుపుచున్నది.

ఆ ప్రకటన యింకా యీక్రింది వివరాలను తెలిపెను.

మార్చి 20 తేదీ మన సేనలు టాంకుదళాల సహాయంతో మాంగ్డా-బుతిడాంగ్ రోడులో గల సొరంగాల ప్రాంతాలమీదికిమరికొంత చుట్టుముట్టినవి. ఆ ప్రాంతమున అనేక శత్రురక్షణ స్థానాలు ధ్వంసంగావింపబడెను. తూర్పున మయూపర్వతపు అడుగున మిత్రసేనలు కొంత దేశము పట్టుకొనెను. టిండా ప్రదేశములో పహారాచర్యలు జరిగెను.

కాబాపాండిన్ నది తూర్పుగా కొందరు జపాను సైనికులు ఉపసంహరించవలసి వచ్చెను.

కలాడానులో పశ్చిమ ఆఫ్రికా పహారాదళాలు చురుకుగా వ్యవహరిస్తున్నవి. ఈ ప్రాంతములో ఫిరంగికాల్పులు కొంత జరిగి ఒక శత్రుఫిరంగి ధ్వంసమయ్యెను.

చిన్‌కొండలలో పరిస్థితి మారకుండా ఉంది. గత 36 గంటల కాలములో టిడింకు ఉత్తరమున మనసేనలపై శత్రువు రెండు సార్లు స్థానికదాడులు సాగించెను. శత్రువు యొక్క మొదటి యత్నంలో మనసేనలు చాటుకుండి శత్రువునే చుట్టుముట్టి ఆదాడిని నగ్నమొనర్చగల్గెను. మన రక్షణలను రహస్యంగా చొచ్చుకొని రావటానికి శత్రువు రెండోప్రయత్నం గావించెను. ఈ దాడి కూడా మనవారు విఫలమొనర్చిరి. ఈ రెండు ప్రయత్నాలలో శత్రువుకు చాలా నష్టాలు కలిగెను. ఈ స్థలమునకు యింకా తూర్పుగా శత్రుదళాలు ఉత్తరముఖముగా ముందుకు సాగుచున్నవి.

కాబాలోయలో ఒక టాంకుల పోరాటం జరిగెను. చాలా శత్రుటాంకులు నాశమయ్యెను. ఒక శత్రుటాంకును మనవారు పట్టుకొనిరి.

చిండ్విన్ పశ్చిమమున శత్రు పురోగమనం

చిండ్విన్‌నది పశ్చిమముగా శత్రుపురోగమనం సాగుచునే యున్నది. మార్చి 20 తేదీన ఒక శత్రుదళముతో మనవారు పోరాటం ప్రారంభించిరి. ఆ పోరాటం యింకా సాగుచున్నది. వివరాలు యిప్పటివరకు తెలియలేదు.

శత్రుకీలకస్థానముల ఆక్రమణ

ఉత్తర బర్మాలో జంబూబాంబు, సంప్రాబం అను రెండు కీలకస్థానములను శత్రువు నుండి మనవారు పట్టుకొనగల్గిరి. జైనానీసేనలు జంబూబాంబుమీద ఫిరంగిగుండ్లను ప్రేల్చి తుదకు దానిని ఆక్రమించినవి. ఫోర్టు హెర్‌స్టు ప్రాంతమందలి ఘూర్కాదళాలు కచిన్ సైనికులు సంప్రాబంను స్వాధీనపరుచుకొనిరి. పిన్నగావును కూడా మనవారు తిరిగి పట్టుకొనిరి.

జంబూబాంబు తూర్పునటలాంగ్ గట్వాంగ్ నందు శత్రు ప్రతిఘటన తీవ్రముగానున్నది. టూరో అనుచోటికి దక్షిణమున టాంకొగా నడ్డకూడా శత్రువు ప్రతిఘటనను వైనాపరులు ఎదుర్కొన్నవి.

సంప్రాబం సమీపమున జపానుసాయుధదళాలు కొల్బలాలు పైయిన్‌టాంగ్ అనుచోట మిత్రస్థావరం మీదికి దాడి సాగించెను. అయితే విశేషనష్టాలతో శత్రువు తరుగగొట్టబడెను. సంప్రాబంకు దక్షిణముగా ఒకమిత్ర పహారాదళ మొకటి చాటనూటుగానుండి 70 శత్రు సైనికులపైబడి వారిలో ముగ్గురిని చంపి 20 మందిని గాయపరచెను.

డైవుబాంబర్లు, యితర విమానాలు అరఖాను, మయూ, కలడాన్ ప్రాంతములలో శత్రుసమూహాలు మార్గాలను యితరలక్ష్యాలను బాంబుచేసి బతిడాంగుకు దక్షిణమున ఒక పెద్ద మందుసు లేవదీసెను. 17 పడవలను కూడా నాశమొనర్చెను. వీటితోపాటు రామరీకి అవలగా 5 పెద్ద స్టీముపడవలు గుంచబడెను.

మార్చి 19/20 తేదీలందు చిన్‌కొండ ప్రాంతాలందును, చిండ్విన్ లోయలోన శత్రువారణా మార్గాలు సైనిక మకాములు రక్షణస్థావరములు బాంబుచేయబడెను.

ఆసాం బర్మా సరిహద్దులో తీవ్ర సంఘర్షణ

మయూ ప్రాంతమునకు పశ్చిమముగా పోరాడుచున్న బ్రిటిషు భారతీయసేనలు హంగ్డా బుతిడాంగు రోడుమీద గల సొరంగపదేశం వైపు పురోగమనం సాగిస్తున్నవని సైనిక అజ్ఞర్వరు తెలుపుచున్నాడు. ఆసాం బర్మా సరిహద్దులో శత్రువు ముందుకు తోసుకొనివస్తూ ఉన్న పలు ప్రదేశములలో తీవ్ర పోరాటం జరుగుచున్నది. శత్రువు చిండ్విన్ నదీతీరము మీద విశేషముగా సైనికులు మోటారు యుద్ధసామగ్రిచేర్చి కబాలోయలో ఉత్తరము తోసుకొని రావటానికి యత్నిస్తున్నాడు. తాంగ్డట్, హోమాలిన్ ఘట్టాల శత్రుసేనలు నదిని దాటినవి. టిడింటూరూ రంగాలతో కలిసే యూకాబాలోయ ప్రదేశమందు శత్రు పురోగమనమునకు తీవ్రప్రతిఘటన యున్నది.

జనరలు స్టిల్వెలుకు జన్మదినం కానుక

ఉత్తర బర్మాపట్టణమైన అడవులలో ఎక్కడో ఒకచోట జనరలు స్టిల్వెల్ గారు తన 61 జన్మదినోత్సవం జరుపుకొన్నారు జైనానీసేనలు జంబూబాంగుట్టను ఆక్రమించుట స్టిల్వెల్ సేనానికి జన్మదినం కానుకయని వారు కీర్తించిరి. జంబూబాం ఆక్రమణతో హుక్వాంలోయ అంతా పూర్తిగా మిత్రసేనల వశములో వచ్చెను. (అ. ప్రె)

శ్రీమతి సరోజినీనాయుడు

కాంగ్రెసు శాసనసభ్యులలో ప్రసంగము

న్యూఢిల్లీ, మార్చి 21:

శ్రీమతి సరోజినీనాయుడుగారిని భారతశాసనసభయందలి కాంగ్రెసు పక్షమువారు తమ పార్టీకి ఆహ్వానించిరి. అప్పుడామె ప్రస్తుత రాజకీయ పరిస్థితులనుగూర్చియు, కాంగ్రెసువారి వైఖరినగూర్చి యుపన్యసించునని తెలియుచున్నది.

కేంద్రరాష్ట్రీయ శాసనసభలకు కొత్తగా ఎన్నికలు జరుపవలెనని కోరుచు కేంద్ర రాష్ట్రీయ శాసనసభ్యులతో గూడిన కన్వెన్షనును సమావేశపరుపవలెనని శ్రీ రాజగోపాలాచారిగారు గావించిన సూచనకు కాంగ్రెసుపార్టీవారు అనుకూలముగా లేరని లాబీ సంభాషణలవల్ల తెలియుచున్నది.

కేంద్రసభ్యుల సమావేశానికి భూలాభాయిగారు వస్తారు

న్యూఢిల్లీ, మార్చి 21:

రాగల ఆదివారం ఢిల్లీలో జరగనున్న భారతశాసనసభ కాంగ్రెసు పార్టీసభ్యుల సమావేశానికి, పైపార్టీనాయకులైన శ్రీ భులాభాయి దేశాయిగారు హాజరవుతారని తెలుస్తున్నది.

శ్రీమతి, సరోజినీ నాయుడు న్నూ, పండిత హృదయనాథ్ కుంజ్రూ న్నూ పుంటున్న మరి కొందరు ఎసెంబ్లీ సభ్యులు కూడా తమ పార్టీ సమావేశంలో పాల్గొంటారట. కాంగ్రెసు సభ్యులు ఎసెంబ్లీకి హాజరయ్యే విషయమున్నూ, రాష్ట్రీ కేంద్ర సభ్యుల కన్వెన్షను జరిపే విషయమున్నూ పై సమావేశంలో చర్చింపబడుతుందట.

యు. పి.

అమిరోద్వీపంలో అమెరికా సేనలు దిగినవి

కెపింగ్‌పై యుద్ధనావలపోటు

లండను, మార్చి 22:

కెపింగుకు వాయవ్యంగా 84 మైళ్లదూరములోగల అమిరో ద్వీపమున అమెరికా సేనలు దిగినవని వైరుతి పెసిఫికు యుద్ధకార్యాలయ ప్రకటన తెలుపుచున్నది అమెరికా సేనలు యీచోట దిగుటవల్ల ట్రక్ అను జపాను నౌకా స్థావరము మిత్రవిమానాల రేంజిలోకి వచ్చినది.

కెపింగ్‌పై పోటు

న్యూ బ్రిటాండులో జపానీయ స్థావరమైన కెపింగ్ మీద అమెరికా యుద్ధనావలు వెయ్యిటన్నుల గుండ్లను ప్రేల్చి బ్బబ్బతీసెను. అమెరికా నావల కెట్టి నష్టంకలుగలేదు యుద్ధనావలు దెబ్బతీసేముందు విమానాలు ఆ శత్రుస్థావరమును బాంబుచేసెను.

మార్షలు దీవులలో శత్రుస్థావరాలపై విమానదాడి

మార్షలు దీవులలో నాలుగు శత్రుస్థావరాలపై అమెరికా విమానాలు దాడి జరిపెను.

అడ్మిరాల్టీ దీవులలో శత్రుశేషమును మిత్రసేనలు హతమార్చుచున్నవి. న్యూ బ్రిటనులో రబాలును మిత్రవిమానాలు మళ్లీ బాంబుచేసెను.

శత్రునావల ముంపు

పేవక్ సమీపమున ఒక జపాను కొన్వాయి మీద మిత్రబాంబర్లు దెబ్బతీసి ఐదు శత్రునావలను ముంచినవని ఒక ప్రకటన తెలుపుచున్నది. ఈ నావలలో అనేక జపాను సైనికులు మునిగిపోయారని అధికారులు అంచనా వేశారు.

15 శత్రునావలను జలాంతర్గాములు ముంచినవి

వాషింగటను, మార్చి 21:

అమెరికా జలాంతర్గాములు 15 శత్రునావల పసిఫికులో కొత్తగా ముంచినవని నౌకాశాఖ కార్యదర్శి కలలను నాక్సగారు నేడు ప్రకటించిరి. రెండు టాంకరులు, 2 రవాణానావలు, 11 సామగ్రినావలు ముంచబడెను. యుద్ధారంభం నుండి అమెరికను జలాంతర్గాములు ముంచిన శత్రునావలుసంఖ్య మొత్తం 642. రూటర్

శత్రుఫిరంగులకు కాసినో గురియగుచున్నది

కాంటినెంటలుహోటలు ప్రాంతాన మిత్రసేనల విజయం

కాసినో, మార్చి 21:—

కాసినోనగరానికై పోరాటం సాగుచునే యున్నది. శత్రుసేనలు పర్వతశిఖరాలపై రక్షణల నేర్పరచుకొని యున్నందున కాసినోనగరంలో నున్న మిత్రసేనలు చేయుచున్న ప్రతి కార్యమును వారు గమనింపగల స్థితిలో నున్నారు. కొండమీద నుండి నగరముపై ఫిరంగిగుండ్లను ప్రేల్చుచున్నారు. ఈకారణమువల్ల పునర్నిర్మాణ ప్రయత్నములు కష్టమగుచున్నను న్యూజిలాండు సేనలు శత్రురక్షణలను భేదించు కార్యమును మానుకొనలేదు. గట్టిదాడులను రక్షణపై మార్షలు కెసర్లింగుగారు కొత్త సేనలను తీసికొనివచ్చుచున్నారు.

అయితవసేనకు చేరిన సైనికులు కాంటినెంటలు హోటలు పనకవైపున స్థావరములను సంపాదించుకొని జర్మనులు ఈ ప్రాంతంలోనికి రాకుండునట్లు అడ్డు కట్టుకొనుచున్నారు.

నెంటు మెతయాన్‌లో కొంతభాగం మిత్రవశం

లండన్, మార్చి 22:—

కెపింగుకు ఉత్తరమునగల నెంటు మెతయాన్ దీవిలో కొంతభాగం మిత్రవశమైందని నేటి ప్రకటన తెలుపుచున్నది.

వెసూవియస్ అగ్నిపర్వతపు ప్రవాహం

రెండుగ్రామాలు ధ్వంసమైనవి

లండను, మార్చి 21:

సాన్‌సెబాస్టినో గ్రామం వెసూవియస్ అగ్నిపర్వతమునుండి బయలుదేరిన ప్రవాహంవల్ల ధ్వంసమైందని రోమునేడియో యీదినం ప్రకటించెను.

మాసిమా దీవిమ్మీద అను గ్రామంకూడా యీ ప్రవాహంవల్ల పాడైనది. వెసూవియస్ నుండి వెలువడిన అగ్నిగోళం రెండుపాయలుగా పారి ఒక ప్రవాహం సాన్‌సెబాస్టినోమీదకు, మరొకటి పెర్కోలా పట్టణం మీదకు ప్రవహించెను. పెర్కోలాను ఖాళీ చేసి యత్నం యీదినం మధ్యాహ్నంనుండి సాగుచున్నది. నేపుల్సు బిట్టర్సు ప్రదేశమునకు కూడా ఎక్కువప్రమాదం వాటిల్లునని ఎంచబడి అరవైఐదునుండి 175000 మందిని వెంటనే ఖాళీచేయుటకు ఏర్పాట్లు జరిగెను. రాయిటరు

కోర్టు తీర్పుతో పరీక్షకు హాజరు

గుంటూరు విద్యార్థినుల కేసు

గుంటూరు, మార్చి 21:

తాడేపల్లి ఉమాహైమవతి అను స్కూలు ఫైనలు విద్యార్థిని పరీక్షకు హాజరుకావచ్చునని యు, కోర్టులో కేసు ఫైసలయ్యేవరకు ఆమె పరీక్షఫలితం ప్రకటింపనవసరం లేదనియు జిల్లాయువజన బి. సి. హెచ్. నారాయణమూర్తిగారు నేడు ఇంటరిమ్ ఆర్డరు జారీచేసిరి.

అమ్మాయి మైనరయినందున ఆమె తండ్రి టి. సీతారామారావుగారు, (1) విద్యాశాఖ డైరెక్టరుపైని (2) హిందూకాలేజి, హైస్కూలు చీఫ్ సూపర్నింటుపైని 2 సి. పి. సి. 39 రూలు ప్రకారం కేసుపెట్టి యీనెల 20 తేదీన గుంటూరులో జరుగు పరీక్షకు ఆమె హాజరగుటను వారు అడ్డకుండా ఉత్తరువు చేయకోరిరి.

ఈ అమ్మాయి జనవరివరకు సెంటు జోసెఫ్ గరల్ స్కూలునందుచదివి, 4-1-44 తేదీన హిందూ హైస్కూలుకి మారింది ట్రాంసఫరు 10-1-44 తేదీన హిందూ హైస్కూలు హెడుమాస్టరు ఆమె పట్టిక పరీక్షకుహాజరు కావచ్చునని నిర్ణయించెను కాని ఆమెయు మరి 10 మంది బాలికలు పరీక్షకు హాజరగుటకు అనర్హులని విద్యాశాఖ డైరక్టరు ఉత్తరువును డి. ఇ. ఒ గారు యిపు పంపజేసిరి. స్కూలు హెడుమాస్టరుల దృష్టిలో వారు అనర్హులని కారణం తెలుపబడెను. కాని హెడుమాస్టరే తనను అర్హురాలని నిర్ణయించినందున యీ ఉత్తరువు వర్తించదని ఫిర్యాదివాదము.

సున్నబుగారి తీర్పులో యిట్లు తెలిపిరి:—

ట్రాన్సఫర్ సర్టిఫికేటులో అన్యథా భావింపబడనందున, హిందూ హైస్కూలు హెడ్‌మాస్టరు ఆమెను అర్హురాలుగ నెంచినందునను పరీక్షకు పంపెను. డైరెక్టరు ఉత్తరువు 4-3-44 నేదీ గన్నియందుటచేతను ఆతనిపై నోటీసు జారీచేసి తీర్పు చెప్పుటకు వ్యవధిలేకున్నది. పరీక్ష 20 తేదినే గనుక, అమ్మాయిపరీక్షకు హాజరయినందువలన నష్టములేదు. ఆమె అర్హురాలగుట్టి యిపుడేమి తీర్పు చెప్పుటలేదు. ఆ తీర్పు చెప్పేవరకు ఆమెపరీక్ష ఫలితం ప్రకటింపబడదనియు, (2) ఆమెకట్టిన పరీక్షరుసుము వాపసు చేయబడదు మరతుపై ఆమెను పరీక్షకు హాజరు కానిచ్చినచో అధికారులకు ఏమి నష్టముండదు.

2 వ ప్రతివాది తరపు వకీలు హాజరై. ఎస్. ఎస్. ఎల్. సి. స్కీము 12 వ నిబంధన ప్రకారం ప్రాతస్కూలు హెడుమాస్టరుని కొత్త స్కూలు హెడ్ మాస్టరు సంప్రదించవలసిందని డైరక్టరు గారు భావించివిరనియు, హిందూ హైస్కూలు హెడు మాస్టరు ఆనిబంధనగూర్చి ఏకోపారబాటు పడియుండునని తెలిపెను

మునసబుగారు ప్రతివాదులకు నోటీసు పంపిరి. విద్యార్థిని నిన్నటినుండి పరీక్షకు హాజరగుచున్నది.

మరి 10 మంది బాలికలు గూడ యిట్లే కేసుచేసి ఉత్తరువులు పొంది పరీక్షకు హాజరగుచున్నారు.

ఆర్థిక బిల్లుపై చర్చ

1-వ పేజీ తరువాయి

'క్విట్ ఇండియా' తీర్మానంలో నీతి విరుద్ధంగానీ చట్టవిరుద్ధంగానీ ఏమీలేదు. తీర్మానాన్ని పురస్కరించుకొనవలసిన అవసరంలేదు. జాతీయప్రభుత్వాన్ని స్థాపించాలి. విదేశపరిపాలన అంతరించాలి' అని శ్యామలాల్‌గారు వాదించారు.

సి. పి. లాసన్ (ఐరోపియనువర్గం) ప్రజారక్షణ సదుపాయాలనుగురించి మాట్లాడుతూ ఇందుకొరకై ప్రస్తుతం వెచ్చింపబడుతూండే విశేషమైన ద్రవ్యం దేశమంతటా వెచ్చించకుండా ముఖ్యంగా ఉపద్రవం ఎక్కువగా వుండే ప్రాంతాలలో మాత్రమే ఖర్చుచేయవచ్చునన్నారు. హారుల యిండ్లలో సైనికులకు నివాసాలు ఏర్పాటు చేయడం వారి సౌకర్యానికేగాని, కట్టుబాటుకు గాని తప్పనిసరిగన్నారు. కలకత్తాలో మిలిటరీ బజ్జు నడిపేవారి అజాగ్రత్తవల్ల మనుష్యులకు, ట్రాముబండ్లు మొదలైన వాటికి జరుగుతున్న నష్టాన్ని వివరించారు.

శ్రీ జమ్నాదాసు మెహతాగారు మాట్లాడుతూ సభవారి నిర్ణయాలను ప్రభుత్వం ఏ మాత్రం కూడా లక్ష్యపెట్టడం లేదన్నారు. కరువు బత్తెములను గురించి ప్రస్తావిస్తూ ఇంగ్లండులో ప్రభుత్వంవారు పసిపిల్లలకు ఉచితంగా పాలు సరఫరాజేసిన విధంగానే ఈదేశంలో కూడా పేదవారికి సౌకర్యాలు కలిగించటం అవసరమనీ, ఇందుకు ధనవంతులపై పన్నులు విధించవలసి వచ్చినా వెనుకాడబోదని అన్నారు. శాసనసభ్యులు 1 వ తరగతి బత్తెములు పుచ్చుకొని, మూడవ తరగతి బండ్లలో ప్రయాణం చేస్తున్నారని హోంమెంబరుగారు చేసిన అవహేళనను విమర్శిస్తూ, ఇలాంటి ఎత్తిపొడుపుమాటలు ప్రభుత్వ సభ్యులకి తగియుండలేదన్నారు. హోమెంబరుగారు ఉపన్యాసం ముగించేలోపుగనే సభ లేవటికి వాయిదా వేయబడింది.

ఎన్నికలు ఎప్పుడు?

తనకు తెలియదని సర్ ఉస్మాను సమాధానం

న్యూఢిల్లీ, మార్చి 22:

ఈ సంవత్సరం కేంద్ర శాసనసభల ఎన్నికలు జరుపబడునా అని రాజా యువరాజ దత్తసింగుగారు స్టేటు కౌన్సిలులో ప్రశ్నించిరి. శాసనసభల కాలపరిమితిని పొడిగించు విషయమై రాజప్రతినిధి గావించు నిర్ణయముపై ఎన్నికలు జరుపకుండుట ఆధారపడియుండునని యు, ఈవిషయమున రాజప్రతినిధి ఎట్టి నిర్ణయం గావించుకొనునో తాను ఊహింపలేనట్లు సర్ ఉస్మానుగారు ప్రత్యుత్తర మిచ్చిరి.

లంచగొండితనం

కుమార శంకరరాయిచౌదరిగారి ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తు యుద్ధశాఖ సప్లయి రైట్యే శాఖలలో లంచగొండితనం ప్రభుత్వ ధనాపహరణం అధికముగా నున్నందున ప్రత్యేక పోలీసుదళం ఏర్పరుపబడెననియు 1943 సంవత్సరాంతమునకు ఈ దళం వారు 429 కేసులను పట్టిరనియు ప్రధాన సైనికాధికారి చెప్పిరి. కొన్ని కేసులలో అపహరింపబడిన మొత్తములు ఉద్యోగులు తీసికొనిన లంచములు అధికంగా నుండెననియు, ఇట్టి ముఖ్యమగు కేసులపట్టుటకై ప్రత్యేకముగ ప్రయత్నింపవలెననియు పెద్ద ఉద్యోగులను ప్రాసిక్యూట్ చేయవలయునని ఈ దళంవారికి ఉత్తరువు నిర్వబడెననియు ఇట్టి కేసులను విచారించుటకు రెండు ప్రత్యేకపుకోర్టులు స్థాపింపబడెననియు త్వరలో మూడవకోర్టు స్థాపింపబడెననియు ప్రధాన సైనికాధికారిగారు చెప్పిరి.

వీచి అధికారులపై అమెరికా చర్యతీసికోదు

వాషింగటను, మార్చి 21:

ఫ్రాన్సుదేశమునకు విముక్తులగనే వీచి ప్రభుత్వాధికారుల పట్లను, అందు ముఖ్యముగ జర్మనితో కలసి పనిచేయవలయునను విధానమును బలపరచిన వ్యక్తులపట్లను అమెరికా ప్రభుత్వమువారు చర్యతీసికొన ఉద్దేశించుచున్నారని గావించిన ప్రకటనలను కఠినంగ ఖండిస్తు అమెరికా ప్రభుత్వపు విదేశాంగశాఖవారు ఒక ప్రకటన గావించిరి.

ఇరాన్ వైజ్ఞానిక రాయబారవర్గము

బొంబాయి, మార్చి 21:

ఈనగరములో 3 రోజులు తీరిక లేకుండా గడిపి ఇరానియన్ వైజ్ఞానిక రాయబారమువారు నేటి సాయంకాలము హైదరాబాదుకు బయలుదేరి వెళ్లిరి. అ. ప్రె.

హంగరీ ఆక్రమణ

1-వ పేజీ తరువాయి

ఐర్లాండుమీద చర్యకు దోవతీస్తుందా?

వాషింగటను, మార్చి 21:

నేటిదినం మంత్రులు, ఉన్నత సైనికశాఖాధికారులు కౌన్సిలుహాల్ గారితో సంగ్రామణలు జరిపిరి. బహుశః ఐర్లాండుపై చర్యతీసికొనుట గురించియు, హంగరీ ఆక్రమణవల్ల ఏర్పడిన పరిస్థితుల గూర్చియు చర్చలు జరిగినట్లు ఊహింపబడుచున్నది. ముందుగ ఎట్టి నోటీసు లేక ఈ సంప్రదింపులు జరిగినవి. సమావేశమునకు వచ్చిన వారందరు సింహద్వారము వైపునకాక, పనుకవైపునుండి విదేశాంగశాఖ కార్యాలయము లోనికి వచ్చిరి. సంప్రదింపులు ముగిసిన పిమ్మటకూడ చర్చింపబడిన అంశములగూర్చి ఎట్టి అధికార ప్రకటన గావింపబడలేదు. యుద్ధనౌకాశాఖల కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు కొంత సేపు ఉన్నత సైనికశాఖాధికారులు ఈ సంప్రదింపుల యందు పాల్గొనిరి. ఆర్థికశాఖ కార్యదర్శి అమ

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు నెం. 61228 రు

రిజిస్టర్డు నెం. 61228 రు

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 1-8-0 బేసరిసైజు కమలం 1-కి రు. 1-4-0

కమ్మల్ సైజు **రాయల్ స్టార్ వజ్రములు** బేసరిసైజు

కమలం 1-కి రు. 1-4 కమలం 1-కి రు. 1

రాళ్లుపెట్టిన నగలు ఆర్డర్లుబట్టి చేసి ఇవ్వబడును. బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్హులు నాయుడు,

షరాఫు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

ఇండియా ప్రభుత్వపు బహుమతీ పత్రాలు

చీట్లు తియ్యడంలో పెద్ద



గెలవండి

బహుదురీ పత్రాలు 10 రూపాయలకు, 100 రూపాయలకు అమ్మబడును. ఒక్కొక్క తరగతికోని పత్రాలు వరుస ప్రకారం అమ్మబడును. ప్రతి వరుసలోనూ లక్ష రూపాయల విలువగల పత్రాలు వుండును. ఒక వరుసలోని పత్రాల అమ్మకం పూర్తిగానే, అందులోని పత్రాలకు చీట్లు తియ్యబడును. సంవత్సరమునకు రెండు పర్యాయములు (జనవరి 15, జూలై 15) చీట్లు తియ్యడం జరుగును. ఈ విధంగా 1949 జనవరి నెలవరకు జరుపబడును.

బహుమతులు:—

రూ. 100 ల పత్రములలో పూర్తిఅయిన ప్రతి వరుసకు

రూ. 50,000 ల బహుదురీ	1	రూ.	50,000
.. 20,000 ల బహుదురులు	2	..	40,000
.. 5,000 ల ..	2	..	10,000
ప్రతి అర్ధ సంవత్సరమునకు లక్షరూపాయల ప్రతివరుసలోని పత్రములకు మొత్తం బహుమతి విలువ.		రూ.	100,000

రూ. 10 ల పత్రములలో పూర్తిఅయిన ప్రతి వరుసకు

రూ. 2,500 ల బహుమతి	1	రూ.	2,500
.. 1,250 ల బహుమతులు	2	..	2,500
.. 500 ల ..	5	..	2,500
.. 250 ల ..	10	..	2,500
ప్రతి అర్ధ సంవత్సరమునకు లక్ష రూపాయల ప్రతి వరుసలోని పత్రములకు మొత్తం బహుమతి విలువ.		రూ.	10,000

బహుమతి గెలిచిన పత్రములను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఏ ఇండియన్ ఆఫీసులో నయినను, ఇంపీరియల్ బ్యాంకులో నయినను, ట్రెజరీలో లేక సబ్ ట్రెజరీలో నయినను యిచ్చిన యెడల బహుమతి సొమ్ము యివ్వబడును.

ఒకసారి బహుమతిని గెలిచిన పత్రము ఆ తరువాత తియ్యబోవు చీట్లలోకూడా కలుపబడును. అందుచేత. మీరు ఒకటి కంటె ఎక్కువసార్లు బహుమతులు పొందవచ్చును.

బహుమతి ధనముమీద రాబడి పన్నుగాని, కార్పొరేషను పన్నుగాని, అధిక లాభాల పన్నుగాని విధించబడదు. బహుమతి పత్రాల పూర్తి విలువ 1949 జనవరి 15-వ తేదీనగాని, తదనంతరముగాని తిరిగి చెల్లించబడును.

ఇండియా ప్రభుత్వపు ఆర్థిక శాఖవారి ప్రకటన

AAA. 617-TG.

శతయుగాని కాదివేద్యాషుల
లోకోపకారి శ్రీకసిందూరము

సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము.
స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.
ఆంధ్ర దేశమంతటా మా బ్రాంచీలు కలవు.
శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.

శ్రీమజ్జంగారాడ్వైద్యశాల,
తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి.

ప్రొవిన్షియల్ టెక్స్‌టైల్ కమీషనరుగారి రాక

నూలు, వస్త్రముల వర్తకుల విజ్ఞప్తులు

18½

చీరాల, మార్చి 18:

మదరాసు ప్రాంతీయ టెక్స్‌టైలు కమీషనర్ యస్. వెంకటేశన్ ఐ. సి. యస్ గారు ఈ వూరికి వచ్చారు. వారు స్థానిక టెక్స్‌టైలు ఆఫీసరు శ్రీయుత పైడిమర్రి వెంకటసుబ్బయ్యపంతులు గారితో గ్రామములోని కొన్ని నూలు, వస్త్రముల కొణములను తనిఖీచేసిరి. వస్త్రములపై టెక్స్‌టూర్కు ముద్రలు సరిగా వేయబడినవా, నీలింగు సరిగా చేయబడినవా మనియు, వర్తకులు నూలు, గుడ్డలు కంట్రోలు ఆర్డరు నిబంధనలు సరిగా అమలు పరుచుచున్నారని చూచిరి. సాయంకాలం 5 గంటలకు గ్రంథివారి మేడమీద వర్తకుల సమావేశము జరిగినది. ఆ సమావేశమునకు కమీషనరుగారు, స్థానిక టెక్స్‌టైలు కంట్రోలు ఆఫీసరుగారు డి వి. సుబ్బారావుగారు వచ్చిరి. సభకు చీరాల, పేరాల, జాంబ్రపేట, చేబ్రోలు మండి గుడ్డల వర్తకులు విరివిగా వచ్చిరి. ఆఫీసరుగారికి సభవారి తరఫున స్వాగతమిచ్చుచు శ్రీయుత నూనె సుబ్బారావుగారు కష్టప్రదముగా ఉపన్యసించిరి. తరువాత చీరాల టెక్స్‌టైలు నూలు ఫెడరేషన్ వారి తరఫున శ్రీయుత మద్దు సాంబమూర్తిగారును, చీరాల చేనేత వస్త్రవర్తకులసంఘము తరఫున శ్రీయుత నూనె సుబ్బారావుగారు, చీరాల గుడ్డల చిల్లర వర్తక విక్రేతలసంఘము తరఫున శ్రీయుత పెనుగొండ సుబ్రహ్మణ్యంగారు, ద్వారపూడి శ్రీకృష్ణా సంతె వస్త్రముల సంఘముతరఫున శ్రీయుత నూనె సుబ్బారావుగారును, రంగువర్తకులు, అద్దకం వస్త్రములు, గుడ్డల బోకువర్తకుల తరఫున మద్దు సాంబమూర్తిగారును- వర్తకులకు గల వారివారి కష్టనిష్ఠురములను దెల్పుచూ వారికివలయు సౌకర్యములు చేయమని కోరుచూ విజ్ఞాపన పత్రములు కమీషనరుగారికి చదివి సమర్పించిరి. వ్యాపారమునకు వలయు సౌకర్యములను గురించి శ్రీయుత పంటూరు శేషయ్య, పొట్టి వీరయ్య, శ్రీరాం రామయ్య గారి రామార్డు రత్తయ్య, గ్రంథి వీరరాఘవులు, పూటుపూరి సుబ్బారావు, మద్ది రామస్వామి పెనుగొండ సుబ్రహ్మణ్యం నేరెళ్ల గురవాంధం, గొల్లపూడి నారాయణశ్రేష్ఠిగారు మొదలైనవారు దీర్ఘముగా ఉపన్యసించిరి. వర్తకుల విజ్ఞప్తులు విని తమచేతనైన పని చేయుదుననియు, వర్తకులు రూల్సుకు భిన్నముగా నడువవద్దనియు, అక్రమముగా గాని అధికలాభాలకుగాని పనిచేయువర్తకులయొక్కయు మిల్లులపేర్లు తనకు తెలుపవలెనని కమీషనరుగారు వర్తకులను కోరిరి. వస్త్రములమీద వర్తకులకు, మిల్లులేబిల్లుమీద రూటెక్కి 25 వంతున లాభము పెంచమని కోరిరి. కమీషనరుగారు అది వీలుకాదనిరి. గుడ్డల వర్తకులకు "క్షి" ఫారము తొలగించుమని కోరిరి. అది కమీషనరుగారు వీలుకాదనిరి. చేనేత వస్త్ర వర్తకులకోర్కెమీద పరుకులు కొనుటకు ఆప్రామీ పేర్లు తెప్పించగా ఏ ఫారంలో వ్రాయవలెనంటుట అనుమతించి అందుకు అర్డర్లు పంపెదమని కమీషనరుగారి చెప్పిరి. సంతలో అమ్ము వర్తకులను కంట్రోలు ఆర్డరునుండి మినహాయించుటకు వీలు లేదనిరి. సీలుచేసిన గుడ్డలకు ఆచూకీ తెలుసుని వాటికి ధరలు త్వరలో నిర్ణయించి అమ్మకమునకు విడుదలచేయుటకు యత్నించెదమని చెప్పిరి. సంతలకుస్థితీసుకొనిపోవు గుడ్డనూటలు ఈ వూరిలో వైశ్యేషేమనులో రవాణాచేయుటకు యితరవస్తువుల కన్న ప్రాముఖ్యము యిచ్చుటకు గజ 1 కి 25 మణుకులనుంచి 200 మణుకులకు హెచ్చింపుచేయకలసినదని కోరగా దానిమయమై ఆలోచించెదమని చెప్పిరి. కమీషనరుగారిని ఒకసారి సంతచూచుటకు ద్వారపూడి రమ్మనమని నూనె సుబ్బారావుగారు కోరగా ప్రస్తుతం రాలేమనియు, తిరుపతి వచ్చెదనని కమీషనరుగారుచెప్పిరి. వచ్చినవారందరికి పండ్లు తమలపాకులు యివ్వబడెను. అంతట సభముగిసినది. మరునాడు కమీషనరుగారు ఈ వూరి టెక్స్‌టైలు కంట్రోలు ఆఫీసును, వీవింగు కలెక్టరి సెంటరును జాంబ్రపేటలోని కొన్ని చేనేతవస్త్రముల పనిని తనిఖీ చేసిరి.

కమీషనరుగారికి చేబ్రోలు గుడ్డల చిల్లర విక్రేతల సంఘము తరఫున ఒక విజ్ఞాపన పత్రము నిన్న ఈదయం సమర్పింపబడెను. అందులో గుడ్డల చిల్లర విక్రేత వర్తకులకు గలుగుచున్న యిబ్బందులను తెల్పి తగువ్యవస్థ తీసుకొనమని కోరిరి. అందుకు వారు ఆలోచించి ఉత్తరువులు పంపెదమని చెప్పిరి.

చీరాల పత్రికా విలేఖరుల సంఘ కార్యదర్శి కమీషనరుగారిని దర్శించి నూలు, గుడ్డలు కంట్రోలు ఆర్డరుక్రింద నమోదు చేయబడు ఉత్తరువుల నకళ్లు పత్రికా విలేఖరులకు సంపమని కోరగా కొనిలము కగువల్ల అట్టికోర్కె నెరవేర్చుటకు వీలులేదనియు, కొనిస్థానిక కంట్రోలు ఆఫీసులో ఆర్డర్లు చూచుకొన వచ్చునని చెప్పి సదుపాయములు కల్పించెదమని కమీషనరుగారి కంట్రోలు ఆఫీసరుగారికి చెప్పిరి. కమీషనరుగారు బెజవాడకు వెళ్లిపోయిరి.

రాజమండ్రి బట్టల వర్తకసంఘం

18½

టెక్స్‌టైలు కమీషనరుకు విజ్ఞప్తి

16 మార్చి: రాజమండ్రి శ్రీ విక్రమహాలులో మద్రాసు ప్రాంతీయ టెక్స్‌టైలు కమీషనరుగారి సమక్షమందు స్థానిక కంట్రోలు ఆర్డరు సందర్భములో తమ కష్టనష్టములను నివేదించుకొనుటకు యూనివర్సిటీ బట్టలవర్తకులు సభ జరిపిరి.

రాజమండ్రి బట్టల వర్తకసంఘ ప్రసిడెంటు తడవర్తి సీతారాంశ్రేష్ఠిగారు కొక్కిలాడి సూరక్ అందు పేసుగుడ్సు మర్చంట్సు అసోసియేషన్ సెక్రటరీ శ్రీ పులవర్తి సీతారామమూర్తిగారు వారి వారి మెమోరాండములను దాఖలుచేసికొనిరి.

1. ఆగస్టు ఆర్డరుప్రకారం సీజు చేయబడిన అన్ స్టాంపుడు క్లాత్ యింకనూ రిలీజు కాబడనిది వెంటనే ఆయా గ్రామములలో నియమించబడిన టెక్స్‌టైలు అస్వయిజరీ బోర్డువారి సలహాపై ధరలు నియమించి వెంటనే రిలీజు చేయించబడవలెనని,

2. మిల్లులద్వారా డైరెక్టుగా హోలుసేలు వర్తకులకు బట్టలు సప్లయి చేయించకపోయుటవలన బ్లాకుమార్కెటు తగ్గించుట కష్టమని,

3. రు 10,000/-లోపు టర్నోవరుగల రిటైలు వర్తకులు అకౌంటంటు బి. సి. యస్ నాలలో నమోదు చేయనవసరం లేకుండా చేయవలెననియు,

4 ఆఫీసర్లద్వారా కొత్త నిబంధనలను వర్తకులకు సకాలములో తెలియపరచి అధ్యయనము నమలులో పెట్టుటకు గడువు యిచ్చిన తర్వాతగాని వర్తకులపై కేసులు పెట్టరాదని,

5. సీజనలు గూడ్సు లెక్సుమార్కు కానివి, కాలవ్యవధి చాటివని కూడా ఆయా సీజనలలో అమ్మకానికి తిరిగి ఆసీజను వచ్చువరకు అమ్ముకొనుటకు కాలవ్యవధి పొడిగించవలసినదని,

6 మిల్లుల నుంచి బేళ్లు వర్తక స్థానములకు చేరుచరికి 8 మాసముల కాలవ్యవధి చాలుట లేదు. అట్టిబేళ్ల సందర్భములో, లోకల ఆఫీసర్లు చర్య జరిపేయెడల ఏమి చేయవలెను.

7. అన్నిరకముల బట్టలపేర్లు ధరల బోర్డుమీద వ్రాసి వర్తక స్థలములయందు వుంచుట చాలాకష్టము. అట్టిది నిర్బంధించకూడదని విన్నవించిరి.

విషయము లన్నియు కమీషనరు గారు విచారించి యీ దినమే సమాధాన మొసంగికి

మద్రాసునుంచి ప్రత్యేకముగా బట్టలకు నియమించగల వక్త వ్యక్తినిపంపి అస్వయిజరీ బోర్డువారి సహాయంతో ధరలు నిర్ణయించివకాలలోపుగా యావత్తు ఆల్ స్టాంపుడు క్లాత్ విడుదలచేయు యేర్పాటు చేయుచున్నారని,

ఏమిల్లువారు సరిఅయిన ధరలకు సరుకు సప్లయి చేయుటలేదో వారిపేర్లు తెలియబరచినయెడల క్రమముగా యిన చర్య తీసుకొందురని,

రు 10,000/- లోపు టర్నోవరుగల చిల్లర వర్తకులు వెలఫారములలో లెక్కలు వ్రాయుట వ్రాయకపోవుట గురించి ఆలోచించుచున్నారని, చిల్లరవర్తకులు 3 మాసములకొక పర్యాయము డిసమూనాలు పంపుట కష్టమేననిన్నీ, ఆ విషయంలో 3 మాసముల కొకపర్యాయం స్టాకు రిపోర్టు పంపించితే సరిపోయే ఏర్పాటు చేయగలరా ఆలోచించుచున్నారని,

మద్రాసు ఆఫీసునుంచి వెలువడు కొత్త నిబంధనలు ప్రతి వర్తకునికి తెలియజేయుట కష్టమని ఆయా వూర్ల అసోసియేషన్లకు మాత్రము తెలియపరచుచుందురని,

మిల్లులనుంచి బేళ్లు వర్తకులకు వచ్చునప్పటికి బేళ్లు విడగొట్టబడు కాలవ్యవధి చాటిపోయినయెడల అట్టిబేళ్లు గొడౌను చేసినంటనే వర్తకులు కమీషనరుగారికి వ్రాతమూలకముగా తెలియపరచినచో వర్తకులకు బేళ్లు విడగొట్టుకొనుటకు అమ్మకమునకు కాలవ్యవధి పొడిగించుటకు వ్యవధి యిచ్చెదమనిరి.

ఆంధ్రమహాసభాధ్యక్షుని ఉగాది సందేశం

బొంబాయి, మార్చి 21:

ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ కె. వి. రంగారెడ్డిగారు ఆంధ్రులందరికీ ఉగాది సందేశం పంపుతూ రాగల సంవత్సరంలో ఆంధ్రులు తమ కర్తవ్యాలు, ఆంధ్ర రాష్ట్ర సాధనలో ఆంధ్రులు జరుపవలసిన పోరాటం, భారత రాష్ట్రపతి ఎన్నికలో, భారత రాజ్యాంగ రచనలో పాటుపడవలసినవని ఆశిస్తున్నారు.

కమిటీమీటి గురించి ఎప్పుడు జరుగవు

ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. హరిసర్వోత్తమరావుగారు ఇటులు వ్రాయుచున్నారు:— సర్ విజయరాఘవాచారి, నిక్కిలి ఇక్కట్టయిన సందర్భములు ఆకస్మికముగా ఏర్పడియుండడము చేత తాడేపల్లిగూడెం, గుంటూరు, రాజమండ్రిలలో అంగీకరించిన కార్యక్రమము నిర్వహించుటకు రాజాలమనియు, 27 వ తేదీయందు గుంటూరులో జరుగు ఆంధ్రమహాసభ కార్యనిర్వాహకవర్గము, స్థాయిసంఘముల సభలు రద్దుచేయుచున్నామనియు తంతి నిచ్చిరి. కావున మెంబర్లు సభలు జరుగవని తెలిసికొన గోరుచున్నాను. ఏప్రిలులో మరల తేదీలు నిర్ణయించబడును.

ఆంధ్రమహాసభ స్థాయి సంఘము

3½

గుంటూరు, మార్చి 19:

ఆంధ్రమహాసభ స్థాయి సంఘసభ గుంటూరులో జరిగే సందర్భములో ఏర్పాటు చేయుటకుగాను ఆహ్వానసంఘము యేర్పాటుచేయుటకు నిన్న సాయంకాలము శ్రీ పట్టి నరసింహారావుగారి అధ్యక్షతన క్రింద తీర్థ జరుపబడెను.

ఆహ్వాన సంఘమునకు అధ్యక్షులు (1) అరవపల్లి వెంకట్రావుగారు. (1) గంటుపల్లి వెంకటప్పయ్యచౌదరి. (2) వి. పుల్లారావు, (3) ఎం. ఏ. సలాముసాహెబు, (4) దేశరాజు హనుమంతరావు, (5) పి. సూరయ్య చౌదరిగార్లు ఉపాధ్యక్షులు.

కార్యదర్శులు—(1) పి. ఆదినారాయణ పంతు (2) పరిగి హనుమంతరావుగార్లు. 10 సభ్యులు గల కార్యనిర్వాహకవర్గము ఎన్నుకొనబడెను.

ఆంధ్రమహాసభ అధ్యక్షులకు విరుద్ధముగా ప్రచారము సలుపుచున్న శ్రీ నాదెళ్ల నాగేశ్వరరావుగారి చర్యను తీవ్రముగా ఖండించుచు వారిపై తగు క్రమశిక్షణ తీసుకొనవలెనని రాష్ట్ర ఆంధ్రమహాసభను కోరుచున్నారు.

—

ది 26 తేదీ పెదేంద్ర గ్రామములో కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యనిర్వాహకవర్గ సభ్యుల సమావేశమును, కృష్ణాజిల్లా రైతు సంఘ కార్యకర్తల సమావేశమును జరుగును.

అన్నిరకముల బట్టల ధరలు బోర్డుమీద వ్రాసి వుంచుట కష్టమని ఆయా గ్రామములలో వుండు అసోసియేషనులతో అవుగాని మిత్తములో దొరకు రకముల ధరల జాబితా తయారుచేయించి జాబితా ప్రతి కొట్టులోను అందరికి తెలియు జాగాలో వుంచవలెనని యికనూ కొత్త రకములు వచ్చినయెడల వాటిధరలు బోర్డుమీద వ్రాయించవలయునని నుడివిరి.

సభానంతరం లేనిటి జల్పాహార విందొకటి జరుపబడెను. విందుకు జిల్లా కలెక్టరుగారు కూడా ప్రత్యేక ఆహ్వానము మీద వచ్చిరి.

సభానంతరం శ్రీ సీతారాంశ్రేష్ఠిగారు, ఆగస్టు లగాయతు డిసెంబరు వరకు కొన్ని రకములకు టెక్స్‌టైలు కమీషనరుగారు నియమించిన రేట్లు కన్న, తెలియక జాస్తి ధరలకు అమ్మిన వారిని వార్నింగు యిచ్చి వదలి వేయవలెనని, కేసులు పెట్టరాదని, వర్తకుల లోటుబాట్లు ఆఫీసర్ల ద్వారా తెలియపరచి, వార్నింగు యిచ్చిన మీదట గాని కేసులు పెట్టరాదని నుడివేసిరి.

Times have changed !

TIME-KEEPERS in Shakespeare's Day & present day



రోజులు మారినవి
షేక్సుపియర్ నాటియోక్కియు
నేటియోక్కియు గడియారాలు



ఎక్స్ట్రా "ఎఫ్"
18 క్యా॥ సాలిడ్‌గోల్డు, హెవీకేసు రు 280
రెగ్యులర్ అరబిక్ లేదా న్యూస్టయిల్‌డయల్ అదెఖరీదు



ఎక్స్ట్రా "హెచ్"
18 క్యా॥ సాలిడ్‌గోల్డు, హెవీకేసు రు 345
వెస్టెండ్ వాచ్ కంపెనీ,
బొంబాయి — కలకత్తా

షేక్సుపియర్ మహాకవి గడియారాల మొదటిదశను చూచాడు అప్పుడు స్క్రూలు లేవు గడియారంభాగాలకు పిన్నులు రివెట్లు వేశేవాడు గీర్ కటింగు చేతితో బహుమోటుగా చేసేవాళ్లు బ్యాటెన్సు స్ప్రింగుకు వంటి పెండ్రలులువాడేవాళ్లు నేడా, గడియారాలు గత నాలుగువందలయేండ్ల పరిణతం పరిశోధన, విజ్ఞానముల అనుభవముతో తయారైనవి ప్రాచీన, అధునాతన పరిశోధనాలు అన్నీ వెస్టెండ్ గడియారాల్లో మిళితమై వున్నవి కావలసినవాళ్లకు కేటలాగుచదివితం.

శవాలాం ప్రతిబింబంకంవల్ల ప్రకటించిన రకాలన్ని సప్లయి చేయుతేకపోవడం జరగ్గలదనిగమనించగలరు. స్టాంపులో వున్నవాటినిఆర్డర్ల ప్రకారమే సంపుటుంటాం

West End Watch Co
Bombay — Calcutta



ఎట్టి పరిస్థితులలోనైనను ఎక్సైడ్‌నే వాడుడు

Exide

స్టార్టు చేయుటకు & లైటుకు

ఎగుమతి విలువ:— (653)

ది జనరల్ యిలెక్ట్రికల్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.
హాగ్మాన్ హౌస్, మౌంట్‌రోడ్, మద్రాసు.
మరియు, బెంగుళూరు, కోయంబత్తూరు, హైదరాబాదు.
మిలిటరీ సర్వీసులకు మినహాయిస్తే సప్లయికు అవకాశములేనందుకు విచారించుచున్నాము.

కేరళ సోప్ యిన్‌స్టిట్యూట్ వారు

సబ్బులు సుగంధద్రవ్యములు మొదలగునవి తయారుచేయుటకు

అవసరమయిన అత్తరులు

దిగువ తెలిపిన బోకుదరలకు విక్రయించెదరు

ఎగ్జి.ఆర్. కాలికట్.

నారింజ	అత్తరు ...	పౌ॥ 1-కి రు.	20/-
కస్తూరి మంజల్	,, ...	,, ,, ,,	12-8
కదంబరమల	,, ...	,, ,, ,,	26-12
ముల్లిలాం	,, ...	,, ,, ,,	14-4
అడవి అల్లం	,, ...	,, ,, ,,	14-4

ఇతర వివరములకు వంపుచేసి మాకు వ్రాసి తెలిసికొనగలరు:

బిజినెస్ మేనేజరు,

కేరళ సోప్ యిన్‌స్టిట్యూట్, కాలికట్.

చూయ్... చూయ్...

వంటయింటి సంగీతం మళ్లీ వినబడుతున్నది

దక్షిణ భారతపు వంటయిళ్లలోనుంచి నిరుత్సాహం, నిశ్శబ్దం పోయినవి. కామధేనుకు అభినందనాలు—పిండివంటల సంగీతాలూ, వంటల గానం గాలిలో వ్యాపిస్తున్నవి. సంతోష దాయకాలయిన లడ్డు, బాంగిరీ, పేణీ, ఉప్పుపిండి, పెసిగారు, బజ్జీ మన మనసుకు తృప్తిగా రుచిం తాము. కామధేను వీటిని చక్కగా తయారుచేస్తుంది. వీటిలో నెయ్యిలేదు, వాడనలేని వంటపాత్రం. కామధేను సుద్రంగా ఉంటుంది చేతితో తాకబడదు. 4 గ్యాలను 10 పౌనులు, 5 పౌనులు టిన్నులలో సీలుచేయబడి అమ్మబడుతుంది నెయ్యిగాన్నా, వెన్నకన్నా చౌక. అయినా, కామధేను పదార్థాలకు రుచిని కలిగించడంలో వాటికేమీ తీసిపోదు.

మంచి వంటవారు కోరేది

కామధేను

వనస్పతి

తయారుచేయువారు:
మెట్టూరు కెమికల్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్
మెట్టూరుడాం — దక్షిణ ఇండియా.

EVK 2 TO

మేనేజింగు ఏజంట్లు:—శేషశాయి బ్రదర్స్ లిమిటెడ్, తిరునెల్వేలి.
సోల్ సెల్లింగు ఏజంట్లు: ఎలైడ్ ఇండస్ట్రియల్ డిస్ట్రిబ్యూటర్స్ లిమిటెడ్, 120 ఆర్మీనియన్ వీధి, మదరాసు.

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, పనాయివ్రాణములకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

LADIES! DELAYED?
Don't worry! Take 'KUMARI' (pills) to restore your period & prevent conception as desired! Speedy & harmless results!! Price Rs. 3. For obstinate cases Rs. 5 V P As. 12 extra:
Mrs. P. DEVEE, F. D S., (M.A.)
Tollygunge: CALCUTTA
స్టాకిస్టులు: మారీ & సన్, 93 నైనాబజార్ రోడ్, మద్రాసు.

క్రొత్త రేపరు



మీ ప్రియతమమైన సబ్బుకు

హమామ్ సబ్బునకు ఇదివరకు ఉపయోగింపబడు ప్రియతమమగు ఆకుపచ్చ బంగారు రంగును స్వచ్ఛపరచునట్టి రేపర్ కాగితమునకు బదులు ఒకరంగు తెల్లకాగితము రేపరును వాడుచున్నాము. కాని దాని సమానాలో ఏమాత్రము మార్పులేదు.

ఈ మార్పునకు నిరీక్షించుడు.

హమామ్

మీ స్నానమునకు గొప్ప సబ్బు.

టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్.
తాతాపురం మరియు బొంబాయి.

పర్దివాలా కేసు

లాహోరు హైకోర్టు తీర్పు సారము

లాహోరు, మార్చి 21:

పర్దివాలా కేసులో తీర్పుచెప్పుచు ప్రధాన న్యాయమూర్తి ఈ క్రిందివిధముగా నుడివెను. ఈ తీర్పుతో యితర న్యాయమూర్తులిద్దరు ఏకీభవించిరి:—

కష్టడీలో నున్న ఒక వ్యక్తినుండి హైకోర్టువారికి సంపబడిన దరఖాస్తును యింతలేలికగా జారుట నాకు మితిలేని సంతాపము కలిగించుచున్నది. ఏనను ఈ పోలీసు అధికారులు తమపై అధికారుల మార్గము నవలంబించుచున్నారని మాత్రము నేను చెప్పదగియున్నది. చాల దరఖాస్తులను ఈ కోర్టువారి యెదుటికి రాకుండ ప్రభుత్వమువారు ఆపిరని యిటీవల ఒక కేసులో నేను చెప్పియుంటిని. ఇట్లు ఆపవలసిన అక్షర మెంతమాత్రము లేకపోయినను వారు వానినాపిరి. ప్రభుత్వమువారే యిట్లు చేసినపుడు క్రింది అధికారులుచేయు బలలో ఆశ్చర్యమేమియులేదు. డి చెయిన చేయబడిన వ్యక్తులు ఈ కోర్టువారికి పంపు దరఖాస్తులను నిరాలస్యముగా కోర్టువారికి చేర్చవలెను. దరఖాస్తు నిష్ప్రయోజనమయ్యెనాయను విషయమును ఈ కోర్టువారే నిర్ణయింపవలసియున్నది. ఈ నిర్ణయము గావించు హక్కు యితరులకు లేదు.

ప్రస్తుత కేసులో రాబిన్‌సను, బెగ్ అను ప్రతివాదు లిద్దరు తమ స్వబుద్ధి నుపయోగించి నిర్ణయములు చేసికొనిరనినాకు రూఢియైనది. ఇట్లుచేయుటకు వారికి యెట్టిహక్కు లేదు. తమపై గైకొనబడిన చర్యలకు వారేబాధ్యులగానె మరెవ్వరు కారు. రాబిన్‌సను తన అఫిడవిటులో ఒక విధమైన క్షమాపణ చెప్పకొనెను. బెగ్ అసలు క్షమాపణ చెప్పనే లేదు. ఈ యిద్దరు అధికారులు తీవ్రమైన కోర్టు ధిక్కారమునకు చేసిరని నేను నిర్ణయింపక పోయినను, వారి ప్రవర్తన హేయముగానున్నది తిరిగి వారీవిధముగా చేయుగూడదు. రాబిన్‌సను, బెగ్ టెక్నికల్‌కోర్టు ధిక్కారమునకు గావించిరని నేను నిర్ణయించుటచేత పర్దివాలా ఖర్చులకుగాను రాబిన్‌సను 100 రూపాయలు బెగ్ 50 రూపాయలు చెల్లింపవలెనని ఉత్తరువు గావించుచున్నాను.

జయప్రకాశ్ నారాయణ్ గారిని డిటెయినుచేయుట క్రమముగాదని హెబియస్ కార్పసు దరఖాస్తు పెట్టుటకు పరిడి నాలాగారు లాహోరు రాగా, ఆయనను డిటెయిను చేసిరి. తర్వాత ఆయన చెరసాలనుండి హైకోర్టువారికి పంపుకొన్న దరఖాస్తును పంజాబు అడ్వొకేటు జనరలుకు, బొంబాయి అడ్వొకేటు జనరలుకు వ్రాసిన లేఖలను పోలీసు అధికారులు ఆపివేసిరి. అందువల్ల ఈ కేసు ఉత్పన్నమయ్యెను. అ. ప్రె

యూనియనిస్టు పార్టీ చచ్చింది

పంజాబు శాసనసభపార్టీ తగవు- గూర్చి జిన్నా ప్రకటన

లాహోరు, మార్చి 21:

ఎం. ఎ. జిన్నాగారు నిన్నరాత్రి 8 గంటలనేపు పంజాబు అసెంబ్లీ ముస్లిముసభ్యులతో ముచ్చటించి జిన్నా సికందరు ఒడంబడిక అన్నదే జరుగలేదనియు, యూనియనిస్టుపార్టీ చచ్చిందనియు చెప్పిరి.

సర్ సికందరుగారు తనతో ఒడంబడికగావించుకోలేదనియు, సికిందరుగారే ఒక ప్రణాళిక వ్రాసి, పంజాబులో మహమ్మదీయులందరు లీగుపక్షమువారే నని ప్రపంచమంతా చాటిరనియు, అందుచే తాను కాదనలేకపోతి ననియు చెప్పిరి. 1937 లో 70 మంది శాసనసభ్యులచే లీగు ఫారాలలో సంతకం పెట్టించి పంపిరనియు, అప్పటినుండి ఆ 70 మంది లీగుపార్టీ సభ్యులేగాని, యూనియనిస్టుపార్టీవారు కారనియు, అసెంబ్లీలో యూనియనిస్టుపార్టీ లేదనియే భావించాలనియు జిన్నాగారనిరి.

ఇప్పటి ప్రధాని మలికుభిజరు హయ్యతుఖాను టివానాగారు సర్ సికందరు లీగు తరఫున గావించిన వాగ్దానములు యితర పార్టీలకు తాను చెల్లించవలసియుందని చెప్పగా, అట్టి స్థిరమయిన వాగ్దానమేది లీగుతరఫున సికిందరు చేయలేదనియు, వీలుగా ఉన్నంతకాలమే లీగు కొయలిషనులో చేరియుండుననియు జిన్నాగారనిరి. యూనియనిస్టుపార్టీ అన్న పేరే తీసిపారేసి లీగు పార్టీ అనుటయే మంచిదనిరి.

స్మట్సువద్దకు భారతీయుల రాయబారము

న్యూఢిల్లీ, మార్చి 21:—

నేటాలు ఇండియన్ కాంగ్రెస్ వారి రాయబారవర్గమునకు దర్శన మిచ్చుటకు ఫీల్డు మార్షల్ స్మట్సు అంగీకరించెనని యిప్పటికి వార్త వచ్చినది. కాన్గ్రెసు శాసనమును ఉపసంహరించు కొనవలెనని రాయబారవర్గమువారు కోరదలచుచున్నారు. (అ. ప్రె.)

ఐ.సి.ఎస్. ఉద్యోగికేసు

రాజమహేంద్రవరము, మార్చి 20:—

శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్. కె. అచ్యుత రామయ్యగార్లమీద తేబడిన కేసులో స్పెషలు మేజస్ట్రేటు గారుబహద్దరు టి. యస్. రాజయ్యగారు నేడు ప్రాసిక్యూషన్ పక్షమున 5 గురు సాక్షులను విచారించిరి.

ప్రాసిక్యూషన్ పక్షమున 88, 89 సాక్షులుగా యిద్దరు కనిస్టేబులును విచారించిరి

ప్రాసిక్యూషన్ పక్షమున 90 వ సాక్షిగా శ్రీ దాసరి నారాయణస్వామిగారిని పరీక్ష చేసిరి. తనకు ఒకటి రెండు ముద్దాయిలను తెలుసుననియు, చింతం చిన్నమ్మాయి ఆనవ్యభిచారస్త్రీ తమయింటి వెనుక కొపురముండెననియు, చింతం చిన్నమ్మాయి రెండవ ముద్దాయి స్వాధీనములో నుండెననియు, ఒకటి రెండు ముద్దాయిలు ఈ స్త్రీ యింటికి వచ్చుచుండెకి వారనియు సాక్షి చెప్పెను.

ఎవిడెన్స్ ఆక్టు 54 వ శెక్షనుక్రింద నారాయణ స్వామిగారి సాక్ష్యము అంగీకరించుటకు వీలులేదని ఒకటవ ముద్దాయి వకీలు రావుబహద్దరు అవసరాల రామారావుగారు నుడివిరి.

ఒకటి, రెండు ముద్దాయిలకు గల సంబంధము, అది ఎట్లు కర్తకు పనికి వచ్చినది రుజువుచేయుట కీసాక్ష్యము అవసరమని పబ్లికు ప్రాసిక్యూటరుగారు చెప్పిరి.

అంతట ఒకటవ ముద్దాయివకీలు ఆక్షేపణను స్పెషల్ మేజస్ట్రేటుగారు నిరాకరించిరి.

ఒకటవ ముద్దాయి న్యాయవాది క్రాసు పరీక్ష చేయగా తమ కేమియు ఉద్యోగము లేదనియు, అప్పుల నిమిత్తము యిల్లును అమ్ముకొంటిననియు, తను పెద్దకుమారుడు నెలకు పాతిక రూపాయలు సంపాదించి సంసారభారమును వహించుచున్నాడనియు సాక్షి చెప్పెను.

ప్రాసిక్యూషన్ పక్షమున 91 వ సాక్షిగా శ్రీ టి కె. నాగన్న అను చాకలిని, 92 వ సాక్షిగా శ్రీ పి. పోతరాజు అను నడ్రంగిని పరీక్షచేసిరి. ఒకటి, రెండు ముద్దాయిలు చింతం చిన్నమ్మాయి యింటికివచ్చు విషయమునుగూర్చి వారు సాక్ష్యమిచ్చిరి.

92 వ సాక్షిని రెండవ ముద్దాయి క్రాసు పరీక్ష చేయగా రెండవ ముద్దాయి యు, డబుకలక్టరు ఆఫీసు బంట్రోతులును చింతం చిన్నమ్మాయికి బజారునుండి పండును, తదితర వస్తువులును తీసికొని వచ్చుచుండెకి వారనియు, యీ వ్యభిచారస్త్రీ కట్టుచీరెలను, ఆమె జీతధారిణి పట్టిచూడగా యీమె వెనకనో గొప్పవారి దగ్గరకు తీరని తలంపక తప్పదనియు సాక్షి చెప్పెను.

అంతట నేటికి విచారణ ముగిసెను.

స్వ. వి.

ఆంధ్ర వేపరు మిల్సు

ఫిబ్రవరిలో ప్రకటితమైన వార్తను గురించి మిల్సు మేనేజిమెంటు వారీక్రింది వివరములను తెల్పుచున్నారు.

మద్రాసుకు బోట్లమీద కొగితమును పంపుటకిది మొదలు గాదు. 38 టన్నుల కొగితాన్ని పంపుటకు 2 బోట్లను పురుర్చుకున్నాము. మిల్లు జనరల్ మేనేజరుగారు 19 తే న్యూఢిల్లీకి వెళ్ళవలసివచ్చింది. అంతకుముందు వారిచ్చిన వుత్తరువుల ననుసరించి కొగితమును పడవల్లోకి యెక్కించినాము. ఈసమయంలో సివిల్ సప్లయిస్ కమీషనర్ గారు మిల్సుకు వచ్చారు లెక్కల పుస్తకాలను చూడాలన్నారు వాటిని తీసుకువెళుతూ తాను బోట్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. మార్చి 4 తే పడవలను మద్రాసుకు వెళ్ళనిస్తున్నామని చెప్పి లెక్కల పుస్తకాలను తిరిగి కంపెనీకి పంపించినారు.

కార్పొరేషను బడ్జెటు

డివిజనులకు ఖర్చులు ప్రత్యేకించుట

మదరాసు, మార్చి 21:

మదరాసు కార్పొరేషను బడ్జెటుపై నిన్నను కౌన్సిలుసభలో చర్చ ప్రారంభమయినది. ఈ సంవత్సరం ప్రత్యేకంగా ప్రతి డివిజనుకి అభివృద్ధి కార్యములకై రూ 2000 చొ॥న ఖర్చు యేర్పాటు చేయబడెను. గోపతి నారాయణస్వామి నాయుడుగారు దీనికి ఆక్షేపించిరి. వి చక్రయ్యనాయుడుగారు డివిజనులకు ప్రత్యేకించుటను బలపరిచిరి.

టి. జి. లక్ష్మణస్వామిగారు దోమల బాధను తొలగించాలనిరి. అన్ని డివిజనులలో ఆస్తిపన్నులను ఎక్కువ చేయుటకు ఎం. ఎస్. సుబ్రహ్మణ్యయ్యరుగారు ఆక్షేపించిరి. ఎన్నికలు జరిగినచో యూనియను పార్టీ గెలుచునో కాంగ్రెసుపార్టీ గెలుచునో తెలియగలదనిరి.

సి. తాడులింగంమదల్యారు విమర్శించుచు, ప్రభుత్వంవారు సప్లయి చేయుచున్న కర్రలు చీల్చకుండా యిస్తున్నందున గోడ ప్రక్క ప్రతియింటివారు కష్టపడి చీల్చుకొని రోడ్లు పాడు చేయుచున్నారనియు, ప్రభుత్వంవారే వీల్చి యివ్వరాదనియు ప్రశ్నించిరి. పన్నులు నాలుగైదు రెట్లు పెంచుట అన్యాయమనిరి. ఈ యేడాది ఆఖరున తిరిగి యెన్నికలు జరుగును. గనుక వోటరులు జాగ్రత్త పరిశీలించాలనిరి.

ఇ. కృష్ణయ్యరుగారు డివిజనులకు రూ 2 వేలు ప్రత్యేకించుటవల్ల ప్రతి డివిజను బాగుపడుననిరి. చర్చ నేడుకూడ జరుగును.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 22:—

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు డిలివరీ ఆఫీసుమెం 73-2-0: 75-0-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగంటి) 1 కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్సుటాక్సులో వసూ 177-0-0 కొబ్బరినూనె 38 పౌనుగల డబ్బా 1 కి 19-0-9: కొబ్బరికాయలు (విలోగా రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరడాతేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంటి 1 వ రకం 210-0-0

చక్కెర: కాన్పూరు 48-3-3. 49-8-3

బంగారు, వెండి: వరహము 1-కి (దోపు రర) రు.49 0-6: వరహము 1 కి (వెల్లరరర) 49-1-6: పెట్టా బంగారు ఔంస 71-4-9: గోల్డు మోహరు॥ 1 కి 70-14-0: పీసువెండి ఔంసు 100 కి (రెడి) 129-8-0: ఔంసువెండి 1 కి 1-5 0.

స్వదేశీ మిల్లునూలు: పడుర మిల్లునూలు 20 నెం. (10 పౌనుల కట్ట) బూడిదె రంగు 15-2-0: 40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదెరంగు 11-6-0: 60 నెం. II(5 పౌనులు) బూడిదెరంగు 20-10-0 80 నెం (5 పౌనులు) 29-12-0

(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు దరలు 20½ కంటోడియా (10 పౌ॥ కట్ట) 14-6-0: 40 నెం కాదు రేసు (10పౌ॥) 22 8-0: 60 నెం వయసీరు (5 పౌను) స్టాకులేదు 60 నెం యస్ కొత్తారి (11వ రకం పౌ॥ 5 కట్ట) 21-6-0 60 నెం. అళగప్ప కొచ్చిన్ (5 పౌను) 21 0-0 80 నెం వయసీరు (5 పౌనులు) స్టాకులేదు 80 నెం యితరరకాలు (5 పౌనులకట్ట) 29-8-0: 100 నెం వయసీరు స్టాకులేదు. దీటా యితర రకాలు స్టాకులేదు.

న్యూయార్కు ప్రత్తి మార్కెటు

న్యూయార్కు, మార్చి 21:—

న్యూయార్కు ప్రత్తి: మే 20.86/20.87: జూలై 20.30/20.31: అక్టోబరు 19.79/19.79: డిసెంబరు 19.61/19.61 జనవరి 19.54/19.54 మార్చి 19.45/19.45 మిడ్లింగ్ హోజరు 21.81 నూలు (గవర్నరర) 20.88 (కనిష్టరర) 20.75

మేనెల వాయిదా ధరలు

కిజి ప్రారంభం నెం		20.75
రన్నె	..	20.74
కిజి ముగింపు నెం		20.76
రన్నె	..	20.77

"లివరైన్"
ఎల్లప్పుడు పులోజిన్నాడు

మదరాసు రేడియో

24-3-1944 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8.30; 2.10 రాధామణి. సంగీత. మ॥ 1.0 రేడియో మహిళామండలి. 1.40; 3-0 రికార్డులు. 2.30 సా॥ 4.30 సి. హెచ్. వి. కామేశ్వరరావు. 5.30; రా॥ 8-0 కాళహస్తి వీరయ్య (వీణ) 7.10; రా॥ 10-0 దేశికాచారి (మురళి) 7.15 గ్రంథపరిచయం (తెలుగు)

మదరాసు 2. ఉ॥ 7.40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6.40 రసతరంగిణి. 7-0 దేశికాచారి (మురళి) 7.10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. రా॥ 9-30 భక్త రఘునాథ - శ్రీ పాతూరి మధుసూదనరావుచే తెలుగు హరికథ.

1½ బందరు పౌరుల సంతాపం

18 నిన్న సాయంత్రం తిలకు మైదానంలో నేషనల్ స్పోర్టు లీగువారి యాజమాన్యాన జరిగిన బహిరంగ సభలో శ్రీ కేమరపు రామదాసు పంతులుగారి మరణమునకై విచారము ప్రకటిస్తూ వారికుటుంబమునకు సానుభూతిని అందజేస్తూ తీర్మానం చేయబడింది. కీర్తిశేషుల గుణగణాలను అనేకులు కీర్తించారు.



డైమండ్ రెడీ అద్దరములు

అన్నిరంగులలోను మీగుండలు ఇంటివద్దచాకలో పత్కారంగు అద్దకం చేసికొనుడు. పా॥ 16 దిర్లైనను రు 4/-లు పి. పి. పి. గా పంపబడును.
DIAMOND SOAP CO., BOMBAY 4.

ఆ దగ్గు నివారించు కొనుము

ఏమాత్రం దగ్గు గోచరించినా దాన్ని ఆపుకోగూడదు. ఆదగ్గు, రొమ్ముపడిశముచల్లగాని, క్షయవల్లగాని, గొంతు నొప్పివల్లగాని, యేకారణంచేత కలిగినప్పటికీ, దాన్ని నిరపాయంగాను, శీఘ్రంగాను, కష్టం లేకుండానున్ను నివారించుటకు వాడవలసినది

టసనాల్
TUSSANOL
COUGH SYRUP
MARTIN & HARRIS, LTD.
T4

India's fighting ships...



There is a new addition to the line of India's Naval ships – the Motor Torpedo Boat. This formidable little craft carries two torpedoes and protective armament. They are capable of a speed of over forty miles an hour and they can catch anything on the seven seas. They are doing great work to-day keeping our sea lines clear of enemy ships and keeping our own shipping safe. These little ships need crews. Men who are keen on a life of thrills and who have experience of running and maintaining petrol or diesel engined vehicles or boats should apply now to join the Navy as Motor Engineers. Rations, accommodation and uniform are provided free. War Risk Money is paid at all times ashore and afloat (except in special circumstances). See panel for rates of pay. Skilled mechanics are eligible for promotion to a higher grade carrying up to Rs. 300/- per month.

Pay The pay of a Motor Engineer IV Class is Rs. 150/- Pay of a Motor Engineer III Class is Rs. 200/- These figures include War Risk Money. As terms of service are liable to change, candidates are advised to check details given in this announcement with the nearest Recruiting Office. 758

R·I·N
India's Navy

Applications marked "Motor Engineers" should be sent to the nearest Recruiting Office or to.

THE COMMANDING OFFICER, R.I.N. DEPOT (DRAFTING OFFICE), BOMBAY.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.